Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 299 విశాఖపట్నం, 17 సెప్టెంబరు 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00




## మహిళా భద్రతపై చైతన్యం పెంచాలి : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

సమాజంలో మహిళల భద్రత, గౌరవంపై అవగాహన పెంచాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఏ మహిళ ఎక్కడైనా.. ఎప్పుడైనా అభద్రతకు లోనుకాని పరిస్థితి నెలకొల్పాల్సిన ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఏదైనా దేశ బలం మహిళల సాధికారతపైనే ఆధారపడి ఉంటుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. సీఎన్ఎన్-న్యూస్18 షీశక్తి 2024 కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.



"మన మహిళలు ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎప్పుడూ ధైర్యం, శక్తి ప్రదర్శిస్తూ ముందడుగు వేస్తున్నారు. మన దేశంలో ఆడవారి భద్రతకు సంబంధించి కఠినచట్టాలు చేశారు. అయినా కానీ, దురదృష్టవశాత్తు అభద్రతా భావం ఇంకా కొనసాగుతోంది. సంప్రదాయవాదం, సామాజిక సంకుచిత భావంతో మహిళలు పోరాడుతున్నారు. చాలా మార్పులు జరిగినా.. ఏళ్ల తరబడి నాటుకు పోయిన సామాజిక భావనలు మహిళా సమానతకు అడ్డంకిగా మారుతున్నాయి. సమాజంగా మనమంతా ఆత్మపరిశీలన చేసుకొని .. పరిస్థితి మెరుగుపడటానికి ఏంచేయాలని ప్రశ్నించుకోవాల్సిన అవసరముంది.

మహిళలకు భద్రత, గౌరవం అనేది దేశ ప్రగతికి చాలా కీలకం. మహిళలకు రక్షణ, వారి మర్యాదను కాపాడుతామని మనందరం కలిసి బలమైన నిర్ణయం తీసుకొని ముందుకు సాగాలి. కొన్ని వందల సంవత్సరాల క్రితమే మన దేశానికి మాతృ హోదా ఇచ్చాము. మనం పుట్టిన ప్రదేశాన్ని తల్లిగా భావిస్తాం. మహిళలకు అత్యుత్తమ గౌరవం ఇచ్చే సంప్రదాయం ఇక్కడ ఉంది. మహిళలను దేవతలుగా పూజిస్తాం. ఒక వైపు దుష్ట సంహారం చేసే కాళీ, దుర్గగా.. మరోవైపు ఆశీర్వదించే లక్ష్మీ, సరస్వతిగా కొలుస్తాము. మహిళలు నిజమైన శక్తికి ప్రతిరూపాలు" అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఈ సారి షీశక్తి కార్యక్రమం 'బ్రేకింగ్ బ్యారియర్స్' అనే థీమ్‌తో నిర్వహిస్తున్నారు. వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన మహిళలు దీనిలో పాల్గొని వారి అనుభవాలను పంచుకోనున్నారు.

## గ్రీన్ ఎనర్జీ రెవెల్యూషన్ మొదలైంది: చంద్రబాబు

**గాంధీనగర్:** ఆర్థిక సంస్కరణలకు ముందు వృద్ధిరేటు సాధారణంగా ఉండేదని, 1991లో సంస్కరణలు వచ్చిన తర్వాత విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో నిర్వహించిన రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారత్ వాసి ఉంటున్నారని, ప్రతి నలుగురు భారత్ ఐటీ నిపుణుల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక వ్యక్తి ఉంటున్నారని చెప్పారు.

" గతంలో ఐటీ ప్రవేశపెట్టినప్పుడు విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ రెవెల్యూషన్ మొదలైంది. గతంలో విద్యుత్ కోతలు తీవ్రంగా ఉండేవి. ఇవాళ విద్యుత్ రంగంలో గణనీయమైన సంస్కరణలు వచ్చాయి. 2014లో రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ప్రవేశపెట్టాం. విద్యుత్ బిల్లుల కట్టడికి ఆర్‌ఈతో పాటు కటింగ్ ఎడ్జ్ సాంకేతికత వాడాలి. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలి.



క్లీన్ ఎనర్జీ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్‌ను ప్రమోట్ చేయాల్సి ఉంది. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలి. గ్రీన్ ఎనర్జీ కారిడార్లను సరిగా నిర్వహించాల్సి ఉంది. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ల ద్వారా నేరుగా ట్రాన్స్‌మిషన్ చేయాలి." అని చంద్రబాబు అన్నారు.

రాష్ట్రంలో ఉత్తమ పారిశ్రామిక విధానాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా ఏపీకి పలు ప్రాజెక్టులు సాధించినట్లు గుర్తు చేశారు. " క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంది. క్లీన్ ఎనర్జీ సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి ఉంది. నెడ్ క్యాప్ నోడల్ ఏజెన్సీగా పని చేస్తుంది. ఏపీలో విన్-విన్‌ర్ విధానంలో భూ సమీకరణ జరుగుతుంది" అని చంద్రబాబు తెలిపారు.

## విద్యారంగ నిపుణులను వీసీలుగా నియమించేందుకు నోటిఫికేషన్ : మంత్రి లోకేశ్

అమరావతి : ఏపీలో గత ఐదేళ్లుగా రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిన విశ్వవిద్యాలయాలను సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. దీనిలో భాగంగా రాజకీయాలకు అతీతంగా విద్యారంగ నిపుణులను వీసీలుగా నియమించేందుకు నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. పరిశోధనపై దృష్టి సారించి, ర్యాంకింగ్స్ మెరుగుపరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వర్శిటీలను జాతీయ, అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలన్న సంకల్పం ఉన్న ఆచార్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని



మంత్రి లోకేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 28 చివరి తేదీ అని ఆయన తన ఎక్స్(ట్విటర్)లో తెలిపారు.

## డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ బాధ్యతలు చేపట్టిన 100 రోజులలోపే ప్రపంచ రికార్డు..



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ బాధ్యతలు స్వీకరించిన 100 రోజులలోపే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభల నిర్వహణ ప్రపంచ రికార్డు సాధించింది. ఆగస్టు 23వ తేదీన 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా

(మిగతా 2లో)

## అమరావతి నిర్మాణంలో భాగంగా 3 కాల్వలను డిజైన్ చేశాం



అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా 3 కాల్వలను డిజైన్ చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్‌ను డిజైన్ చేసినట్లు చెప్పారు. వీటిపై ఏడీసీ ఛైర్మన్, అధికారులతో చర్చించామన్నారు. వచ్చే వర్షాకాలానికి ఈ కాల్వలను పూర్తి చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఉండవల్లి, వైకుంఠపురం వద్ద పంపింగ్ స్టేషన్లు ప్లాన్ చేసినట్లు చెప్పారు.

ఉండవల్లి వద్ద 12,350 క్యూసెక్కులు, బకింగ్‌హామ్ కెనాల్ వద్ద 4 వేల క్యూసెక్కులు, వైకుంఠపురం వద్ద 5,650 క్యూసెక్కులు వెళ్లేలా ప్రణాళిక ఉందన్నారు. ఇవన్నీ పూర్తయితే అమరావతి రాజధానిలో వరద సమస్య ఉండదని పేర్కొన్నారు. ఎంత వరద వచ్చినా కెనాల్‌లో స్టోర్ అయ్యే విధంగా ఉంటుందని వివరించారు. మొత్తం ఆరు రిజర్వాయర్లు ప్లాన్ చేశామన్నారు. నీరుకొండ వద్ద 0.4 టీఎంసీల నీరు

(మిగతా 2లో)

## సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్‌లో బ్రహ్మా కుమారీస్ జాతీయ మీడియా సదస్సు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బ్రహ్మకుమారి సంస్థ అందిస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘం అని విశాఖ మాజీ డిప్యూటి మేయర్, టీడీపీ సీనియర్ నాయకుడు దాడి సత్య నారాయణ ప్రశంసించారు. విశాఖ బాలయ్య శాస్త్రి లే అవుట్ వద్ద గల సింధూర అతిథి గృహంలో బ్రహ్మ కుమారీస్ విశాఖ పట్నం మీడియా వింగ్ సర్వీస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్ మౌంట్ అబూలో జరిగే జాతీయ మీడియా సదస్సు ను విశాఖ జర్నలిస్టులు జయప్రదం చేయాలి అని కోరారు. పలు అంశాలు మీద అక్కడ శేషన్లు జరుగుతాయి అన్నారు. విశాఖ పట్నం జర్నలిస్టులు ఈ సదస్సు విజయ వంతం చేయాలి అని కోరారు. తాను కూడా బ్రహ్మ కుమారీస్ సంస్థ బోధనలు అనుసరిస్తున్నాను అన్నారు. జర్నలిస్టుల యాత్ర విజయ వంతం అవ్వాలి అని ఆశాభావం వ్యక్తంచేశారు. బ్రహ్మ కుమారీస్ కేంద్రాలు ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లుతున్నాయి అని ప్రశంసించారు.

అనంతరం నిర్వాహకులు ఆయనను, జాతీయ వినియోగదారుల మండలి ఛైర్మన్ సాయి రమేష్, నంది అవార్డు గ్రహీత శివ జ్యోతి, ఇతర అతిథులను శాలువ జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అలాగే, జర్నలిస్టుల దినోత్సవం వేడుకలు జరిగాయి.

రాజస్థాన్ లో గల మౌంట్ అబూలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ముఖ్య కేంద్రంలో జాతీయ మీడియా సదస్సు జరుగుతుందని బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరి తెలిపారు. ఆమె సోమవారం జరిగిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది సెప్టెంబర్ నెల 26 నుండి 30 వరకు జరగబోయే జాతీయ మీడియా సదస్సుకు విశాఖ జర్నలిస్టులు 32 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు ఆమె గుర్తు చేశారు. సదస్సులో దేశం

(మిగతా 2లో)

## స్నేహపూర్వక వాతావరణంలో ఏపీ ఫిల్మ్ ఇండస్ట్రీని రాష్ట్రానికి రప్పిస్తాం

### ఫెడరేషన్ ఛైర్మన్ కి కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీని స్నేహ పూర్వక వాతావరణంలో తెలంగాణ నుంచి రప్పించేందుకు కృషి చేస్తామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావుకి హామీ ఇచ్చారు. విశాఖలో కేంద్రమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన డా.కంచర్ల రాష్ట్రంలోని ఫిల్మ్ ఇండస్ట్రీ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యాచారణను, సినిమా వాతావరణానికి విశాఖపట్నంతోపాటు ఉత్తరాంధ్ర, రాయలసీయ, గోదావరి ప్రదేశాలు ఏ విధంగా ఉపయోగపడతాయో మంత్రికి వివరించారు. అంతే కాకుంగా ఇండస్ట్రీ విశాఖకు తరలి రావడం ద్వారా . ఎన్నో వందల కుటుంబాలకు ప్రత్యేక్షంగా ఉద్యోగాలు, పరోక్షంగా ఉపాది కలుతుందని చెప్పారు. దానికిపై కేంద్ర మంత్రి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమ రాష్ట్రానికి రావడం ద్వారా ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలు కూడా రాష్ట్రానికి రావడానికి అవకాశం వుంటుందన్నారు. తద్వారా రాష్ట్రంలోని సినిమాలు నిర్మించేవారు తెలంగాణ వెళ్లే శ్రమ తగ్గుతుందన్నారు. 24 క్రాఫ్ట్ కి సంబంధించిన సిబ్బంది, 64 కళలకు సంబంధించిన కళాకారులకు కూడా నిత్యం ఉపాది లభించడానికి ఆస్కారం వుంటుందన్నారు. ఈ విషయాన్ని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ భారత ప్రభుత్వ సమాచార , ప్రసార మంత్రిత్వ శాఖ మంత్రతో చర్చించి సినిమా పరిశ్రమకు సంబధించిన

(మిగతా 2లో)



## 'వారు నన్ను అవమానించారు.. కానీ': విపక్షాలపై ప్రధాని మోదీ



అహ్మదాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. వీటిలో భుజ్ నుంచి అహ్మదాబాద్ వరకు భారత్‌లో తొలి వందే మెట్రో రైలుతో పాటు అనేక వందే భారత్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు తన పట్ల ప్రవర్తించిన తీరును గుర్తు చేసుకున్నారు.

మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లో ప్రతిపక్షాలు నన్ను అనేకసార్లు ఎగతాళి చేశాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అయితే.. ప్రతిపక్షాల అవమానాలకు స్పందించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అక్టోబర్ 2 తేదీన గాంధీ జయంతి సందర్భంగా వడ్డాది గ్రామంలో అమ్మ హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ మరియు యూత్ ఫెస్టివల్ నిర్వహించనున్న నేపథ్యంలో ఈ రోజు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ స్వగృహంలో పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ యువతరంలో ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలన్నారు.సంస్థ సభ్యులు తో వారు గతంలో నిర్వహించిన సేవా కార్యక్రమలు గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఉత్తరాంధ్ర లోనే అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించే వి.వినోద్ బాలు గారిని ప్రత్యేకంగా అభినందించారు ఇప్పటివరకు 999 శిబిరాలు నిర్వహించడం అనేది సాధారణ విషయం కాదు అని వారి సేవలను ప్రత్యేకంగా కొనియాడారు.వడ్డది లో నిర్వహించే రక్తదాన శిబిరంతో వెయ్యి శిబిరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ముందుగా అభినందనలు తెలియజేసి రానున్న రోజుల్లో అన్ని విధాలుగా అండగా ఉంటామనితెలియజేశారు.కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు , ఉపాధ్యక్షులు శ్రీరామ్ మరియు అమ్మ హెల్పింగ్ హార్ట్స్ సంస్థ టీం సభ్యులు పాల్గొన్నారు.

# వందే భారత్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో నగర మేయర్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరాల మధ్య దూరాన్ని తగ్గించేందుకు హై స్పీడ్ వందే భారత్ రైలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు.

సోమవారం ఆమె విశాఖపట్నం నుండి దుర్గ్ మధ్య వందే భారత్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానాయాల శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు భరత్, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, గణబాబు, విష్ణు కుమార్ రాజు, మాజీ శాసనసభ్యులు గొల్ల బాబురావు, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధ్ర ప్రసాద్, పోలీస్ కమిషనర్ తదితరులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని




ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరాల మధ్య దూరాన్ని తగ్గించేందుకు ఈ హై స్పీడ్ రైలు ఎంతో ఉపయోగపడతాయని, విశాఖపట్నం - దుర్గ్ ఈనెల 20వ తేదీ నుండి గురువారం మినహా ప్రతిరోజు విశాఖపట్నం నుండి మధ్యాహ్నం గంటలు 2.50 నిమిషాలకు బయలుదేరి రాత్రి గంటలు10.50 నిమిషాలకు దుర్గ్ చేరుతుందని అలాగే ఉదయం గంటలు 5.45 నిమిషాలకు దుర్గ్ లో బయలుదేరి మధ్యాహ్నం గంటలు 1.45 నిమిషాలకు విశాఖ చేరుతుందని తెలిపారు. ఈ రైలును నేడు ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ లో నమో భారత్ ర్యాపిడ్ రైలు పేరుతో ప్రారంభిస్తున్నారని వర్చువల్ గా నేడు విశాఖలో ఈ రైలు ప్రారంభించడం జరిగిందన్నారు.

# కెనడాలో తెలుగు విద్యార్థి మృతి

కెనడాలో విషాదం చోటు చేసుకుంది. ఉన్నత విద్య, ఆ తర్వాత మంచి ఉద్యోగం ఆశతో కెనడాకు వెళ్లిన తెలుగు యువకుడు ప్రమాదంలో మృత్యువాతపడ్డాడు. దీంతో అతడి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తల్లడిల్లుతున్నారు.

వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ లోని మీర్ పేటకు చెందిన ప్రణీత్ ఎంఎస్ చదవడానికి కెనడాకు వెళ్లాడు. సెప్టెంబర్ 15న తన పుట్టిన రోజు కావడంతో తన అన్న, స్నేహితులతో కలిసి ఔటింగ్ కు వెళ్లాడు. ఈ క్రమంలో అక్కడ ఒక లేక్ లో చాలా సేపు బోటులో గడిపారు. ఆ తర్వాత ఈత కొట్టడానికి దిగిన సరస్సులో దిగిన ప్రణీత్ ప్రమాదవశాత్తూ అందులో మునిగి మృత్యువాత పడ్డాడు. స్నేహితులు అతడిని కాపాడటానికి ప్రయత్నించినా ఫలితం దక్కలేదు.

ఇలా ఉన్నత విద, ఉద్యోగం ఆశలతో విదేశాలకు వెళ్లిన ప్రణీత్ ను సరస్సు మింగేసింది. దీంతో అతడి స్నేహితులు పోలీసులకు సమాచారమిచ్చారు. కెనడా పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ప్రణీత్ ను బయటకు తీశారు. అప్పటికే అతడు మృత్యువాత పడ్డాడు. దీంతో పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రణీత్ సోదరుడు, స్నేహితులను ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనకు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

హైదరాబాద్ లోని మీర్ పేటకు చెందిన రవి, సునీతలకు ప్రణీత్ రెండో కుమారుడు అని తెలుస్తోంది. ప్రణీత్ అన్న కూడా ఉన్నత చదువుల కోసం కెనడాలోనే ఉన్నాడు. ఆ దేశంలోని టోరంటో నగరంలో ఉంటున్న అన్నదమ్ములు తమ స్నేహితులతో కలిసి అక్కడ ఉన్న లేక్ కు వెళ్లారు. ప్రణీత్ పుట్టిన రోజు కావడంతో అంతా కలిసి పార్టీ చేసుకున్నారు. సరదాగా గడిపారు. అప్పటిదాకా కేరింతలు, తుళ్లింతలతో గడిపిన ప్రణీత్ ఈత కోసమంటూ సరస్సులో దిగాడు. మధ్య వరకు ఈదుకుంటూ వెళ్లి మునిగిపోయాడు. బోటులో ఉన్న అతడి అన్న, మిగతా స్నేహితులు రక్షించడానికి ప్రయత్నించినా అప్పటికే నీట మునిగి ప్రణీత్ మరణించాడు. పుట్టిన రోజు నాడే తన కుమారుడు మృతి చెందడంతో ప్రణీత్ తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. అతడి మృతదేహాన్ని తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం చేయాలని కన్నీటితో విన్నవిస్తున్నారు.

## పంచాంగం

మంగళవారం 17 -09-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, వర్షరుతువు
భాద్రపద మాసం

| | |
|---|---|
| తిథి | : బ. చతుర్దశి ఉ. 11.09 |
| నక్షత్రం | : శతభిషం ప. 02.30 |
| వర్జ్యం | : రా. 08.29 ల 09.59 |

## కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన కార్యక్రమాలు

**విజయనగరం:** స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వరకు పర్యావరణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పర్యావరణ ఇంజనీర్ డా.బి.బి.సరిత వెల్లడించారు. పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. వీటిలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, వివిధ రకాల వ్యర్థాల నిర్వహణ పద్ధతులపై ప్రజల్లో, సంబంధిత వర్గాల్లో అవగాహన కల్పించడం, ఉత్తమ వ్యర్థాల నిర్వహణ పద్ధతులను అవలంబించేలా ప్రోత్సహించడం, బస్ స్టాండ్‌లు, రైల్వేస్టేషన్‌లు, బీచ్ లు వంటి ప్రదేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలను తొలగించి స్వచ్ఛమైన ప్రాంతాలుగా రూపొందించడం, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ పద్ధతులపై అవగాహన కలిగించడం వంటి పలు కార్యక్రమాలను పర్యావరణ పక్షోత్సవాల్లో భాగంగా చేపడుతున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా భావితరాల వారికి పర్యావరణ స్పృహ కలిగించేలా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

తొలిరోజున ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ నిషేధంపై పాఠశాల విద్యార్థులు, ప్రజలకు అవగాహన కలిగిస్తామన్నారు

వ్యర్థాల నిర్వహణ పద్ధతులపై పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు

మూడో రోజున చింతపల్లి బీచ్ వద్ద భారీ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు

హెచ్.బి.ఎల్.లిమిటెడ్ బ్యాటరీ వ్యర్థాల రీసైక్లింగ్ పరిశ్రమకు పాఠశాల విద్యార్థులకు క్షేత్రస్థాయి సందర్శనకు తీసుకువెళ్లి అవగాహన కల్పిస్తామన్నారు

మునిసిపాలిటీలు, కార్పొరేషన్లతో కలసి ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలు చేపడతామన్నారు

ఏడో రోజున మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు

ఎనిమిదో రోజు నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు

కళాజాత బృందాల ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు

బస్ స్టాండ్‌ల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు

ఆరోగ్య సంరక్షణ సంస్థలతో కలసి బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు వెల్లడించారు.

కళాశాల విద్యార్థులతో వివిధ రకాల వ్యర్థాల రీసైకిల్ చేయడంపై అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు.

రైల్వేస్టేషన్ ల శుభ్రత కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు

ఉత్తమ శుభ్రత పద్ధతుల కోసం ప్రతిజ్ఞ తీసుకొనే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు

పర్యావరణ అనుకూల జీవనశైలి అలవరచు కొనే అంశంపై చివరి రోజున సైకిల్ ర్యాలీ లు నిర్వహిస్తామని తెలిపారు

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి అయిన అక్టోబరు 2వ తేదీ వరకు నిర్వహించే పక్షోత్సవాల్లో జిల్లా ప్రజలంతా భాగస్వాములై పర్యావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరూ తమవంతు తోడ్పాటు అందించాలని కోరారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ బాధ్యతలు చేపట్టిన 100 రోజులలోపే ప్రపంచ రికార్డు..

ఉన్న 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించారు. రూ.4500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసింది. ఈ మేరకు సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని పవన్ కల్యాణ్ నివాసంలో కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు సంబంధించిన పత్రాన్ని, మెడల్‌ను వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు అందజేశారు. గ్రామాలకు స్వపరిపాలన అందించాలనే ఆకాంక్షతో మొదలైన ఈ ప్రయాణంలో ఈ కొత్త మైలు రాయిని అందుకోవడం ఆనందంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామ సభలు విజయవంతం చేయడంలో భాగస్వాములైన అధికార యంత్రాంగానికి, స్థానిక సంస్థల ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. గ్రామ సభలో పాల్గొని దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియచేశారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు గ్రామసభల్లో భాగస్వాములైనందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి డైరెక్టర్ కృష్ణ తేజ, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్, సంయుక్త కమిషనర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామాలు స్వయం సమృద్ధి సాధించి 'స్వర్ణ పంచాయతీ'లుగా అభివృద్ధి చెందేలా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.. ఇందులో భాగంగా ఆగస్టు 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేసారి ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ గ్రామసభల్లో లక్షలాది గ్రామీణులు, రైతులు, కూలీలు, అధికారులు, కలెక్టర్లు, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వానపల్లి గ్రామంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మైసూరవారిపల్లెలో నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈ సభల్లో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో సాగించే అభివృద్ధి పనులు మీద, వివిధ పథకాలు ఉపయోగించుకొని గ్రామాలు ఎలా అభివృద్ధి బాటలో సాగలన్నదానిపై విస్తృతంగా చర్చ జరిగింది. గ్రామసభల్లో ఒకేరోజున రాష్ట్ర వ్యాప్తంగా రూ.4,500 కోట్ల పనులను ఆమోదించారు. 87 విభిన్న పనులకు సంబంధించి తీర్మానాలు చేశారు. ఈ పనుల వల్ల 9 కోట్ల మందికి ఉపాధి లభించేలా, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి ఫలాలు అందేలా గ్రామసభల్లో నిర్ణయాలు జరిగాయి. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు, పశువుల పాకలు, చెరువుల పూడికతీత, హార్టికల్చర్ పనులు, చెక్ డ్యాం నిర్మాణం, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు తదితర పనులను చేసుకునేందుకు గ్రామస్థులంతా ఒకేసారి రాష్ట్రంలో ఆమోదం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలను తూతూమంత్రంగా నిర్వహించకుండా గ్రామీణులంతా కలిసి కూర్చొని చర్చించిన తర్వాత నిర్ణయాలు తీసుకునేలా చైతన్యం కలిగించింది. మహిళలు, యువత గ్రామసభలకు తరలివచ్చి గ్రామానికి ఏమి అవసరమో దానిపై చర్చించి, తీర్మానం చేసేలా ప్రోత్సహించింది.

రాష్ట్రమంతటా ఒకేసారి జరిగిన ఈ గ్రామ సభల నిర్వహణ కార్యక్రమం భారతదేశంలోనే జరిగిన అతి పెద్ద గ్రామపాలన కార్యక్రమంగా ప్రపంచ రికార్డులకెక్కింది. ఇదే స్ఫూర్తిని, గ్రామాల భవిష్యత్తు కీర్తిని, కొండంత ఆశయ దీప్తితో ముందుకు తీసుకెళ్లి గ్రామ స్వపరిపాలనలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలపాలన్నదే కూటమి లక్ష్యం అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

### అమరావతి నిర్మాణంలో భాగంగా 3 కాల్వలను డిజైన్ చేశాం

నిల్వ చేసేలా, కృష్ణాయపాలెం వద్ద 0.1 టీఎంసీల నీరు, శాఖమూరు వద్ద 0.01 టీఎంసీలు, లామ్ వద్ద 0.3 టీఎంసీలు, వైకుంఠపురం వద్ద 0.3 టీఎంసీల నీరు నిల్వ చేసేలా రిజర్వాయర్లు ఏర్పాటు చేస్తామన్నారు.

### సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్ లో బ్రహ్మ కుమారీస్ జాతీయ మీడియా సదస్సు

నలుమూలల నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొంటారన్నారు. ఆరోగ్యం, ఆధ్యాత్మికత, మెడిటేషన్ వంటి అంశాలు మీద అవగాహన కల్పిస్తారని తెలిపారు. విశాఖలో గల ప్రింట్, ఎలక్ట్రానిక్, వెబ్ చానల్స్ మీడియా ప్రతినిధులను తీసుకు వెళ్తూన్నా మన్నారు. మానసిక, శారీరక దృఢత్వం కోసం సదస్సులో పలు సూచనలు, సలహాలు ఇస్తారన్నారు. ఈ సదస్సులో రాజయోగ ధ్యానం, తదితర క్లాసులు జరుగుతాయన్నారు. సెప్టెంబర్ 27 న ఆరోగ్యకర - సంతోష కర సమాజం ఆధ్యాత్మిక సాధికారత - మీడియా పాత్ర అంశం మీద జాతీయ సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 28 న పాజిటివ్, నెగెటివ్ డ్యిమెన్షన్ ఆఫ్ సోషల్ మీడియా అంశం మీద ప్లీనరీ సెషన్ వుంటుందన్నారు. న్యాయమూర్తులు, మీడియా ప్రతినిధులకు పలు అంశాలు మీద సేషన్లు , వర్క్ షాపులు వుంటాయని తెలిపారు ఆధ్యాత్మిక ఉన్నతితో పాటు, క్రమశిక్షణ తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. సెప్టెంబర్ 24 న విజయ నగరం మీడియా ప్రతినిధుల బృందం రైలులో రాజస్థాన్ బయలు దేరుతారని తెలిపారు. జర్నలిస్టులకు సెప్టెంబర్ 29 న అక్కడ పలు ప్రాంతాలకు సైట్ సీయింగ్ కూడా వుంటుందన్నారు. ప్రపంచ వింతల్లో ఒకటయిన బిల్వాడి దేవాలయం సందర్శనం వుంటుంది అన్నారు. సదస్సులో పాల్గొనే జర్నలిస్టులకు సర్టిఫికెట్ లు అందజేస్తాం అన్నారు.

బ్రహ్మ చేత తపస్సు చేయించిన రాజస్థాన్ మౌంట్ అబూ పరమ శివుని ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందన్నారు. ఆధ్యాత్మిక భావాలు వుండే వారు అందరూ శివుడిని ఆరాధించాలి అని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శక్తి కేంద్రం బ్రహ్మకుమారీ సంస్థ పేరు గాంచిందన్నారు. బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 142 దేశాల్లో ఆధ్యాత్మిక ప్రచారం చేస్తున్నారన్నారు. అక్టోబర్ నెలలో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు , విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణ బాబు, టీడీపీ నేత దాడి సత్యనారాయణ వంటి ప్రముఖులు పాల్గొంటారు అని తెలిపారు. జాతీయ సదస్సులో పలు రిలాక్స్ విధానాలు బోధిస్తారు అన్నారు.

జాతీయ వినియోగదారుల మండలి చైర్మన్ సాయి రమేష్, మాట్లాడుతూ, మౌంట్ అబూ పరమ పవిత్ర పుణ్య క్షేత్రం అన్నారు.


మీడియా సమావేశంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ సభ్యులు సిద్దు, మురళీకృష్ణ, సునీత, నారాయణ, భవాని, సత్యవతి, లావణ్య, పావని, రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరియ సేవలో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంప్రదించుటకు ఫోన్ నెంబర్ 85558- 57990కు సంప్రదించాలని బ్రహ్మకుమారి రామేశ్వరి కోరారు.

### స్నేహపూర్వక వాతావరణంలో ఏపీ ఫిల్మ్ ఇండస్ట్రీని రాష్ట్రానికి రప్పిస్తాం

కేంద్ర కార్యాలయాలను విభజన చేయాల్సిందిగా కోరడంతోపాటు రాష్ట్రంలో కార్యాలయాల ఏర్పాటుకి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఈ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లడంతోపాటు సినిమా పరిశ్రమ అభివృద్ధికి తనవంతు సహకారం అందించామని చెప్పారు.అనంతరం రాష్ట్ర చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం వన సమారాధన కరపత్రాన్ని స్టేట్ కమిటి ఆధ్వర్యంలో మంత్రి ఆవిష్కరించారు. అలాగే బాలభాను అర్చక సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ శాంతికోసం ఐదురోజుల పాటు ఆరిలోవన ఎర్ని దుర్గమాంబ ఆలయ ప్రాంగణంలో యజ్ఞం, యాగాలదులు, ప్రత్యేక పూజాకార్యక్రమాలకి సంబంధించిన కరపత్రాన్ని కూడా మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి రామ్మోహన్ నాయుడుని డా. కంచర్ల ఈ సందర్భంగా ఆహ్వానించారు. ప్రపంచ శాంతి కోసం తలపెట్టే ఈ మంచి కార్యక్రమం విజయవంతం కావాలని మంత్రి ఆకాంక్షించారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గోండు శంకర్ ను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని డా.కంచర్ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ గా ఎంపికైన డా.కంచర్ల అచ్యుతరావుని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా కంచర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ప్రతినిధులు, అర్చరక సంఘం ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల సందర్భంగా భారీ అన్న సమారాధన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని సోమరాజుపేట శ్రీ సాంబమూర్తి కోవెల ఏరియాలో గణపతి నవరాత్రుల సందర్భంగా శ్రీ బాలగణపతి సేవా సంఘం వారు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులకు కుప్పిలి జగన్ వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో ఈ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డైట్ విద్యాసంస్థల చైర్మన్ దాడి రత్నాకర్ పట్టణ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి కొట్ని రామకృష్ణ అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల సత్యనారాయణ సుగ్గు రామారావు పట్నాల భాస్కరరావు అయిత అప్పల నారాయణ పండూరి సత్యనారాయణ కరాటే తదితరులు పాల్గొన్నారు.

వి-శాఖ సమాచారమ్

మంగళవారం 17-09-2024

## అత్యుత్తమ ఆరామస్థలి

సముద్రం ఉపరితలంలో తరంగాలతో నాట్యమాడుతుంది. నురగలతో నవ్వుతుంది. గాలివాన వచ్చినప్పుడు ఘోష పెడుతుంది. అయినా లోలోపల అగాధంలో ప్రశాంతంగా, గంభీరంగా, మౌనంగా ఉంటుంది.

అటువంటి దివ్యమైన, ఆధ్యాత్మికమైన అంతరాంతరమే లేకపోతే, మనిషి ఈ లోకంలోని అలుపెరుగని కార్యకలాపాల మధ్య నిలకడగా మనుగడ సాగించలేడు. నిజానికి మనం సేదతీరే అత్యుత్తమ ఆరామస్థలి మన హృదయమే! తక్కిన విడిది స్థానాలన్నీ తాత్కాలికమైనవే. కొన్నాళ్లకు విసుగు పుట్టించే విరామాల తావులే !

అందుకే అసలైన ఆనందాభిలాషులు అంతర్ముఖులు. వారు ఎందరిలో ఉన్నా ఏకాంతవాసులు. మనుషుల్ని పొద్దుచాలని జీవులుగా మార్చేస్తున్న జీవనవేగంలో అరుదుగా లభించేది చిత్తశాంతి. ఆ మానసిక ప్రశాంతితో పాటు మహనీయ స్ఫూర్తిని కూడా ప్రసాదించే స్వస్థలి మాత్రం మన అంతరంగమే !

మన దినచర్య ఎందరినో కలుసుకోవడంతోనే సరిపోతుంది. కాని, మనల్ని మనం కలుసుకోవడానికి సమయం దొరకడం లేదు. మనలోకి మనం తొంగి చూసుకునేందుకు, మన మనసేమి చెప్పాలనుకుంటుందో ఆలకించేందుకు వీలు చిక్కడం లేదు.

అందుకే 'నిన్ను నువ్వొకసారి కలుసుకొని, నీవెవరివో తెలుసుకో' అంటారు అత్యుత్తమ ఆరామస్థలి మన హృదయమే!

సముద్రం ఉపరితలంలో తరంగాలతో నాట్యమాడుతుంది. నురగలతో నవ్వుతుంది. గాలివాన వచ్చినప్పుడు ఘోష పెడుతుంది. అయినా లోలోపల అగాధంలో ప్రశాంతంగా, గంభీరంగా, మౌనంగా ఉంటుంది.

అటువంటి దివ్యమైన, ఆధ్యాత్మికమైన అంతరాంతరమే లేకపోతే, మనిషి ఈ లోకంలోని అలుపెరుగని కార్యకలాపాల మధ్య నిలకడగా మనుగడ సాగించలేడు. నిజానికి మనం సేదతీరే అత్యుత్తమ ఆరామస్థలి మన హృదయమే! తక్కిన విడిది స్థానాలన్నీ తాత్కాలికమైనవే. కొన్నాళ్లకు విసుగు పుట్టించే విరామాల తావులే !

అందుకే అసలైన ఆనందాభిలాషులు అంతర్ముఖులు. వారు ఎందరిలో ఉన్నా ఏకాంతవాసులు. మనుషుల్ని పొద్దుచాలని జీవులుగా మార్చేస్తున్న జీవనవేగంలో అరుదుగా లభించేది చిత్తశాంతి. ఆ మానసిక ప్రశాంతితో పాటు మహనీయ స్ఫూర్తిని కూడా ప్రసాదించే స్వస్థలి మాత్రం మన అంతరంగమే !

మన దినచర్య ఎందరినో కలుసుకోవడంతోనే సరిపోతుంది. కాని, మనల్ని మనం కలుసుకోవడానికి సమయం దొరకడం లేదు. మనలోకి మనం తొంగి చూసుకునేందుకు, మన మనసేమి చెప్పాలనుకుంటుందో ఆలకించేందుకు వీలు చిక్కడం లేదు.

అందుకే 'నిన్ను నువ్వొకసారి కలుసుకొని, నీవెవరివో తెలుసుకో' అంటారు.

## బాధితులను ఆదుకోవడంలో చంద్రబాబు దిట్ట - కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు బాధలు కలిగినప్పుడు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునేందుకు అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్న కారణంగా విపత్తులు ఏకకాలంలో సంభవించిన ప్రజల్లో మనోధైర్యం కలిగించి గుండె ధైర్యంతో ఎదుర్కొని బాధితులకు బాసటగా నిలిచి యుద్ధ ప్రాతిపదికన మంత్రివర్గాన్ని శాసనసభ్యులు ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించిన కారణంగా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ముఖ్యమంత్రికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. జగన్ కానీ ఈ సమయంలో ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే అనుభవ రాహిత్యానికి కృష్ణాజిల్లా మొత్తం ఈపాటికి కొల్లేరులో కలిసిపోయేదని, వాస్తవంగా గతంలో కృష్ణా నదికి వరదలు వచ్చినప్పుడు అధికార యంత్రాంగం ముందస్తు హెచ్చరికలు చేసిన తగు చర్యలు తీసుకోకుండా ప్రకాశం బ్యారేజ్ వద్ద పడవ అడ్డంపెట్టి చంద్రబాబు ఉంటున్న నివాసం మునిగిందా లేదా అని డ్రోన్ కెమెరాలతో పరీక్షించిన విషయం అందరికీ తెలిసిందేనని వెంకటరావు అన్నారు. విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలబడవలసిన ప్రతిపక్ష పార్టీ వైసీపీ లేనిపోని అపోహలు సృష్టించి, ప్రజలను భయాందోళనలో ముంచెత్తడం, వరద బాధితులకు ఏ విధమైన సాయం చేయకపోగా తన వెకిలి చేష్టలతో బాధితుల దగ్గరికి వెళ్లి సంక్షేమ పథకాలు చంద్రబాబు ఇచ్చారా సూపర్ సిక్స్ అందుతున్నాయా తల్లికి వందనం 15 వేలు అందుతున్నాయా పిచ్చి మాటలతో జగన్ ఆనందపడ్డారని, బాధితులకు ప్రకటించిన కోటి రూపాయలు ఇవ్వకుండా బాధితులను ఆదుకోకుండా నేరస్తులపై ఉండే ప్రేమ వరద బాధితుల పట్ల లేకపోవడం ఆయన చిత్తశుద్ధిని తెలియజేస్తున్నదని వెంకటరావు మండిపడ్డారు. తెలుగుదేశం ప్రచార కార్యదర్శి కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ ఒకవైపు కూటమి ప్రభుత్వం వరద బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటూనే ప్రజలు వరదలో నష్టపోయిన పరిహారాన్ని ఏ విధంగా ఎవరికి ఎంత చెల్లించాలని దానిపై నిరంతరం కృషి చేస్తున్నారని ఈనెల 17వ తేదీన వరద బాధితులకు పరిహారం చెల్లించడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సిద్ధం చేస్తున్నారని సత్యనారాయణ అన్నారు. 81 వ వార్డు కార్యదర్శి రామోజు శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న దీపాలంకరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలం లోని మూలపేట శ్రీ అంజనేయ్య స్వామి ఆలయం వద్ద శ్రీవినాయక నవరాత్రుల సందర్భంగా ఆదివారం రాత్రి శ్రీ కృష్ణ మారుతి యువజన సంఘం ఆధ్వర్యంలో దీపాలంకరణ. భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సంఘం నాయకులు ఉప్పిలి గణేష్,సురేంద్ర, కోన సత్యనారాయణ ప్రసాద్, ఐతా గణేష్, ఉప్పిలి బాలు, పల్ల తులసి రామ్,అజయ్,పాల్గొన్నారు.

## గణిత ఉపాధ్యాయుడు రామచంద్రమూర్తి, పద్మజ దంపతులకు జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు




కాకినాడ : గణిత ఉపాధ్యాయుడు నల్లం అచ్యుత రామమూర్తి, భార్య ఆంగ్ల ఉపాధ్యాయిని యాళ్ళ పద్మజ దంపతులకు జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో సత్కారం పొందారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ శిక్షా సాగర్ ఫౌండేషన్ గుజరాత్ వారి ఆధ్వర్యంలో హేమచంద్రాచార్య శిక్షాసాగర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ఈ నెల 15వ తేదీన గుజరాత్ రాష్ట్ర పాటన్ నందుగల శిక్ష సాగర్ ఫౌండేషన్ కార్యాలయంలో జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుండి ఎన్నిక కాబడిన ఉపాధ్యాయులను సత్కరించారన్నారు .మన రాష్ట్రం నుండి జెడ్ పి పి హెచ్ ఎస్ ప్లస్ మూలపేట నందు గణిత ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న నల్లం అచ్యుత రామ చంద్ర మూర్తి పాటు గా జడ్పీ పి హైస్కూల్ పై ప్లస్ బార్సు ఉప్పాడ కొత్తపల్లి నందు ఆంగ్ల ఉపాధ్యాయిని గా పని చేస్తున్న తన భార్య యాళ్ళ పద్మజను ఘనంగా సత్కరించినట్లు చెప్పారు. విద్యార్థులకు తమదైన శైలిలో మెలుకువలతో విద్యాబోధన చేయడమే కాకుండా విద్యార్థుల సర్వతో ముఖాభివఅద్ధికి తాము చేయుచున్న కృషిని గుర్తించి ఈ అవార్డులను మన రాష్ట్రం తరపున తమ ఇరువురికి పద్మశ్రీ అవార్డు గ్రహీత జ్ఞానాజీ పటేల్ , మరొక నలుగురు వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న ఉపాధ్యాయుల చేతుల మీదుగా ఈ అవార్డులు తమకు అందజేసినట్లు చెప్పారు. ఈ అవార్డు కార్యక్రమంలో చత్తీస్గడ్ ,మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ,గుజరాత్, ఆంధ్ర ప్రదేశ్ ,తెలంగాణ ,సిక్కిం, హర్యానా ,రాజస్థాన్, మహారాష్ట్ర ల నుండి ఉపాధ్యాయులు హాజరైనట్లు చెప్పారు. కాగా అవార్డు గ్రహీతలను మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, పాఠశాలప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, అభినందించారు.

## 17 నుండి సదరం క్యాంపు పున ప్రారంభం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అకాల వర్షాల కారణంగా రద్దు చేయబడిన పెన్షన్ వెరిఫికేషన్ సదరం క్యాంపు కార్యక్రమం తిరిగి ఈ నెల 17వ తేదీ మంగళవారం నుంచి పునఃప్రారంభమవుతుందని అనకాపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.క్రింద తెలిపిన మండలాల వారీగా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త పెన్షన్లు సర్టిఫికెట్స్ మంజూరు చేయడం జరగదని అలాగే అంధత్వం చెవిటి, మూగ మానసిక రోగులకు ఈ పెన్షన్ కి అర్హులు కాదని తెలియజేయడమైనది. కొత్త పెన్షన్లగురించి వివరాలు తెలుసుకోవాలనుకునే వారు పేషెంట్స్ ని తీసుకురాకుండా అటెండర్స్ వచ్చి ఎన్టీఆర్ హాస్పిటల్ ఆవరణంలో ఉన్న మెడికల్ సూపరింటెండెంట్ ఎన్టీఆర్ భరోసావారి కార్యాలయంలో వివరాలు తెలుసుకోవచ్చని తెలియజేయడమైనది.

**క్యాంపు నిర్వహించు తేదీలు..**

17వ తేదీన సబ్బవరం, కె.కోటపాడు, 18న నర్సీపట్నం, పాయకరావుపేట, 19న కశింకోట, ఎలమంచిలి, 20న కోటవురట్ల, నక్కపల్లి, 21న నాతవరం, గొలుగొండ, 23 రావికమతం, రోలుగుంట, 24న దేవరపల్లి, బుచ్చయ్యపేట, 25న ఎస్. రాయవరం, మాకవరపాలెం, 26న చీడికాడ, మాడుగుల మండలాలకు చెందిన వారికి నిర్వహించడం జరుగుతుందన్నారు.

## చైనాలో బెబింకా టైఫూన్ బీభత్సం




చైనాను మరో తుపాన్ వణికిస్తోంది. మొన్నటి వరకు హైనాన్ ప్రావిన్స్‌ను యాగి తుపాన్ ఇబ్బంది పెట్టగా.. ఆదివారం నుంచి బెబింకా టైఫూన్ బీభత్సం సృష్టిస్తోంది. దాదాపు 70 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా షాంఘై నగరాన్ని ఓ తుపాన్ నేరుగా తాకిందని అధికారులు చెబుతున్నారు. గంటకు 151 కి.మీ. వేగంతో సిటీని తాకిందన్నారు. బెబింకా ప్రభావంతో ఈదురుగాలులు వీస్తుండడం, వర్షం కురుస్తుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. షాంఘైలోని రెండు విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేసింది. రైళ్లు, బస్సుల రాకపోకలు కూడా నిలిపివేసినట్లు తెలిపింది. టైఫూన్ ప్రభావంతో భారీ వర్షం, పెనుగాలులు వీస్తుండడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. పలు పార్కులు, వినోద ప్రదేశాలను అధికారులు క్లోజ్ చేశారు.

షాంఘై నగరాన్ని తుపాన్లు నేరుగా తాకడం అత్యంత అరుదని అధికారులు తెలిపారు. చివరిసారి 1949లో టైఫూన్ గ్లోరియా తర్వాత మళ్లీ ఇప్పుడు బెబింకా టైఫూన్ ఈ సిటీని అల్లకల్లోలం చేస్తోందని వివరించారు. టైఫూన్ కారణంగా ఆదివారం రాత్రి నుంచి విమానాశ్రయాలను మూసేశామని, వందలాది విమానాలను రద్దు చేశామని చెప్పారు. ఇటీవలే చైనాలోని హైనాన్ ప్రావిన్స్‌ను యాగి తుపాను ఇబ్బందిపెట్టింది. ఈదురు గాలులు, వర్షాల కారణంగా విద్యుత్ సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## నిమజ్జనం వేళ.. రోడ్లపై పేపర్లు, పూలు వేయకుండా భక్తులు సహకరించాలి: ఆమ్రపాలి

హైదరాబాద్ మహానగరం పరిధిలో గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేశామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. నిమజ్జనం సందర్భంగా మంగళవారం నుంచి మూడు రోజుల పాటు 15 వేల మంది జీహెచ్ఎంసీ సిబ్బంది మూడు షిఫ్టుల్లో పనిచేస్తారని చెప్పారు. జీహెచ్ఎంసీ పరిధిలో 465 క్రేన్లు, హుస్సేన్‌సాగర్ వద్ద 38 క్రేన్లు ఏర్పాటు చేశామన్నారు. నిమజ్జనం వేళ.. భక్తులు పార్టీ పేపర్లు, పూలు, చెత్త రోడ్లపై వేయకుండా సిబ్బందికి సహకరించాలని ఆమ్రపాలి కోరారు.

## సెప్టెంబర్ 17న ఏం జరిగింది




తెలంగాణలో ఎన్నికలకు దగ్గరపడుతున్న కొద్దీ రాష్ట్రంలో పొలిటికల్ వాతావరణం హీటెక్కుతోంది. సెప్టెంబర్ 17 ఆ హీట్‌ను మరింత పెంచింది. సెప్టెంబర్ 17 నుంచి రాజకీయ లబ్ధి పొందాలని పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. బీజేపీ విమోచన దినోత్సవం అంటుంటే.. కాంగ్రెస్ విలీనం అంటోంది. అధికార బీఆర్ఎస్, ఎంఐఎం జాతీయ సమైక్యత దినోత్సవం అంటున్నాయి. దీంతో ప్రస్తుత తెలంగాణ రాజకీయాలు సెప్టెంబరు 17 చుట్టూ తిరుగుతున్నాయి. ఇంతకీ సెప్టెంబర్ 17న ఏం జరిగింది? ఆరోజుకు ఉన్న ప్రాముఖ్యత ఏంటి ? అనేది ఓసారి తెలుసుకుందాం.

మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. అయితే నిజాం పాలనలోని దక్కన్ ప్రాంతం మాత్రం 13 నెలల తర్వాత అంటే సెప్టెంబర్ 17న స్వేచ్ఛావాయువులు పీల్చుకుంది. ఆపరేషన్ పోలో పేరుతో నాటి కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సైనిక చర్య ఫలితంగా నిజాం నవాబు.. భారత సమాఖ్యలో విలీనానికి అంగీకరించారు. తెలంగాణతోపాటు మరాఠ్వాడా, హైదరాబాద్ కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు నిజాం నవాబు పాలనలో ఉండేవి. భారతదేశంతో ఈ సంస్థానానికి సంబంధం ఉండేది కాదు. దీంతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా.. నిజాం సంస్థానంలో మాత్రం రాలేదు. స్వాతంత్ర్యం సంస్థానాలను దేశంలో విలీనం చేసే ప్రక్రియను కేంద్రం చేపట్టింది. అందుకు నిజాం నవాబు ఒప్పుకోలేదు. తాము ప్రత్యేక సంస్థానంగానే ఉంటామని.. అవసరమైతే పాకిస్థాన్‌లో కలుస్తామని అన్నారు. దేశం మధ్యలో ఉన్న సువిశాల ప్రాంతం భారత యూనియన్‌లో చేరకపోతే.. అది దేశ మనుగడకే ముప్పు. దీంతో హైదరాబాద్ సంస్థానంపై సైనిక చర్యకు దిగాలని నాటి హోం మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ నిర్ణయించారు. అదే సమయంలో నిజాం నవాబు పాకిస్థాన్ సాయం కోసం వర్తమానం పంపారు. ఐక్యరాజ్య సమితిని కూడా ఆశ్రయించాడు.

భారత సైన్యం 1948 సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానం ముట్టడిని నలువైపుల నుంచి ప్రారంభించింది. ముందుగా మహారాష్ట్ర వైపు నుంచి అన్ని గ్రామాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీనికి నల్ దుర్గ్ అనే సైన్యాధికారి నాయకత్వం వహించారు. సెప్టెంబర్ 14న ఔరంగాబాద్, జాల్నా, నిర్మల్, వరంగల్, సూర్యాపేటను ఆధీనంలోకి తీసుకొని హైదరాబాద్ వైపు వచ్చారు. మద్రాస్ వైపు నుంచి వచ్చిన సైన్యానికి ఎ.ఎ. రుద్ర, తుల్జాపూర్, తల్ముమడి నుంచి బయల్దేరిన సైన్యానికి జనరల్ డిఎస్ బ్రార్ నాయకత్వం వహించారు. కర్ణాటక వైపు నుంచి వచ్చే సైన్యానికి బ్రిగేడియర్ శివదత్త నాయకత్వం వహించారు. హైదరాబాద్‌కు నలుదిశలా భారత సైన్యం ఒక్కో గ్రామాన్ని ఆధీనంలోకి తీసుకుంటుంటే.. ఆయా గ్రామాల్లోని ప్రజలు ఆర్మీకి స్వాగతాలు పలికారు.

భారత సైన్యం ముందు రజాకార్లు, నిజాం సైన్యం ఎదురు నిలవలేకపోయింది. మూడు రోజుల్లోనే దక్కన్ భాగాన్ని పూర్తిగా భారత ఆర్మీ స్వాధీనం చేసుకుంది. సెప్టెంబర్ 16న మధ్యాహ్నం సమయానికి భారత సైన్యం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో మోహరించింది. భారత సైనిక చర్యకు భయపడి నిజాం సైన్యం ప్రధానాధికారి ఇద్రూస్ లొంగిపోయాడు. సెప్టెంబర్ 17న సాయంత్రం సుమారు 5 గంటల సమయానికల్లా భారత ఆర్మీ హైదరాబాద్‌ను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకుంది. ఆ తర్వాత కాసేపటికే నిజాం నవాబు భారత ప్రభుత్వానికి లొంగిపోతున్నట్టు రేడియో ద్వారా ప్రకటించాడు. అలా ఆపరేషన్ పోలో పూర్తయి.. నిజాం నవాబు నుంచి తెలంగాణ స్వాతంత్ర్యం పొంది భారత యూనియన్‌లో కలిసింది.

ఇప్పుడదే రోజున రాష్ట్రంలో హైవోల్టేజీ రాజకీయానికి రంగం సిద్ధమవుతోంది. బీజేపీ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తుంటే.. అధికార బీఆర్ఎస్ మాత్రం జాతీయ సమైక్యత దినోత్సవం పేరిట కార్యక్రమాలు చేపడుతోంది. ఇక కాంగ్రెస్ విలీన దినోత్సవం అంటుండగా..ఎంఐఎం కూడా జాతీయ సమైక్యత దినోత్సవం పేరిట ఓల్డ్ సిటీలో తిరంగా ర్యాలీకి ప్లాన్ చేసింది. ఇలా ఒక్కో పార్టీ ఒక్కోలా సెప్టెంబర్ 17న నిర్వహిస్తున్నాయి. అయితే.. ఏ పార్టీ ఎలా నిర్వహించినా.. ప్రజలు ఎలా స్వీకరిస్తారనేది ఇక్కడ ప్రాధానాంశం.

## సావిత్రి అంటే అందమే కాదు .. అమాయకత్వం కూడా!



సావిత్రి .. కొన్ని దశాబ్దాల పాటు వెండితెరను ఏలిన మహానటి. సావిత్రికి ముందు కూడా చాలామంది హీరోయిన్స్ ఉన్నారు .. సావిత్రి తరువాత కూడా చాలామంది హీరోయిన్స్ వచ్చారు. కానీ మహానటి అనిపించుకున్నది ఒక్క సావిత్రి మాత్రమే. అప్పట్లో ఎన్టీఆర్ .. ఏఎన్నార్ చాలా బిజీ .. ఆ ఇద్దరి సినిమాలలో చేస్తూ సావిత్రి మరింత బిజీ. కథ ఏదైనా .. పాత్ర ఏదైనా సావిత్రి ఉంటే ఒక నిండుదనం .. ఒక పండుగదనం.

అలాంటి సావిత్రి జీవితంలో ఎన్నో ఆటుపోట్లు. బయటికి తెలిసినవి కొన్ని .. తెలియనివి ఎన్నో. అప్పట్లో సావిత్రి ఒక తిరుగులేని కథానాయిక. అప్పటి స్టార్స్ చాలామంది .. ఆమెతో సీన్ అంటే ఒకటికి రెండుసార్లు రిహార్సల్స్ చేసుకునేవారట. ఎంతో ఇమేజ్ ఉన్నప్పటికీ, తన తోటి హీరోయిన్స్ తో సావిత్రి చాలా కలివిడిగా ఉండేవారట. తాను ధరించిన ఆభరణలలో ఏదైనా బాగుందని ఎవరైనా అంటే వెంటనే తీసి వాళ్లకి ఇచ్చేసేవారట.

సావిత్రి చివరి రోజులలో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు చెప్పుకుంటున్నారు. కానీ ఆ సమయంలో చాలా మందికి ఈ విషయం తెలియదట. అంటే ఎంతోమందికి ఎన్నో దానాలు చేసిన ఆమె, ఆ విషయాన్ని ఎవరితో చెప్పుకోలేదన్న మాట. సావిత్రికి మొండితనం ఎక్కువనే మాట అక్కడక్కడా వినిపిస్తూ ఉంటుంది. కానీ ఆమె జీవితాన్ని పరిశీలనగా చూస్తే, అమాయకత్వమే ఎక్కువని అనిపిస్తుంది. అమాయకుల చుట్టూనే తెలివైనవాళ్లు ఎక్కువ మంది చేరతారనే మాట నిజమనిపిస్తుంది. సావిత్రి గురించి ఎవరు ఎన్ని రకాలుగా చెప్పినా ఆమె పట్ల అభిమానం అణువంత కూడా తగ్గదు. అందుకు కారణం ఆమె అందం .. అభినయం మాత్రమే కాదు, స్వచ్ఛమైన అమాయకత్వం కూడా.

# ఉదయాన్నే చన్నీటి స్నానంతో లాభమా?



ఉదయాన చన్నీటి స్నానంతో ఉత్సాహం ఇనుమడిస్తుందని పలువురు అనడం వింటూనే ఉంటాం. కానీ ఉత్సాహంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని కూడా ఇటీవల కొన్ని అధ్యయనాలు తేల్చాయి. అయితే, చన్నీటి స్నానం విషయంలో ఆచితూచి వ్యవహరించాలని నిపుణులు చెబుతున్నారు. రెండు వైపులా పదునున్న కత్తిలాంటి ఈ అలవాటుతో అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు చన్నీటి స్నానంతో తక్షణం రక్తప్రసరణ వేగవంతం అవుతుంది. వైద్యులు చెప్పే దాని ప్రకారం, చల్లటినీరు ఒంటిపై పడగానే రక్తనాళాలు కుంచించుకుపోతాయి. కాసేపటికి మళ్లీ యథాతథస్థితికి చేరుకుంటాయి. దీంతో, రక్తప్రసరణ కాస్త తగ్గి మళ్లీ జోరందుకుంటుంది. ఫలితంగా గుండెతో పాటు ఇతర కీలక అవయవాలకు ఆక్సిజన్ సమృద్ధిగా అంది ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. గుండె జబ్బులు దరిచేరవు. తరచూ చన్నీటి స్నానాలు చేసే కొందరిలో బీపీ నియంత్రణలో ఉన్నట్టు కొన్ని అధ్యయనాల్లో తేలింది.

చన్నీటి స్నానంతో రోగ నిరోధక శక్తి కూడా మెరుగవుతుందట. వరుసగా 30 రోజుల పాటు చన్నీటిస్నానం చేసిన వారిలో అంటువ్యాధులు వచ్చే అవకాశం మిగతా వారితో పోలిస్తే ఏకంగా 29 శాతం మేర తగ్గినట్టు నెదర్‌లాండ్స్‌లో జరిగిన ఓ అధ్యయనం తేల్చింది. చన్నీటి స్నానంతో ఒంట్లో తెల్లరక్త కణాల ఉత్పత్తి పెరిగి ఇన్ఫెక్షన్లు ఎదుర్కొనే శక్తి ఇనుమడిస్తుందట.

ఒక్కసారిగా చల్లటి నీరు ఒంటిమీద పడగానే ఒళ్లు జలదరిస్తుంది. ఫలితంగా మెదడు అలర్ట్ అయిపోతుంది. ఎడ్రనలిన్ అనే హార్మోన్ విడుదలై గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఈ సహజసిద్ధ మార్పులతో మెదడు శరీరం, ఒకేసారి అప్రమత్త మవుతాయి. ఆలోచనల్లో స్పష్టత, ఏకాగ్రత పెరిగి పనులు త్వరగా చేయగల సామర్థ్యం వస్తుంది. చన్నీటి స్నానాలతో మూడు కూడా మారుతుంది. డిప్రెషన్ దూరమవుతుందని అధ్యయనాల్లో తేలింది.

క్రీడాకారులు, అథ్లెట్లకు చన్నీటి స్నానం చాలా మేలు చేస్తుంది. ఆటలతో అలిసిన కండరాలు చన్నీటి స్నానంతో పూర్తిగా కోలుకుంటాయని స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు చెబుతున్నారు. అయితే, పూర్తి ఐస్ బాత్ అంతటి మేలు కలగకపోయినా కొంత వరకూ ఉపయోగకరమే అని అంటున్నారు.

చన్నీటి స్నానం చేసే వారిలో బరువు కూడా నియంత్రణలో ఉంటుందట. చల్లని నీరు శరీరంలో బ్రౌన్ ఫ్యాట్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. తరచూ చన్నీటి స్నానం చేసే వారిలో బ్రౌట్ ఫ్యాట్ క్రియాశీలకంగా మారుతుంది. దీంతో, జీవక్రియలు మెరుగై బరువు తగ్గుతారట.

చన్నీటి స్నానంతో జుట్టు, చర్మానికి కూడా మేలు కలుగుతుందట. చల్లని నీరు కారణంగా చర్మంలోని రంధ్రాలు చిన్నవై పోతాయట. దీంతో, చర్మంలోని సహజసిద్ధమైన నూనెలు నిలిచే ఉండి చర్మకాంతి ఇనుమడిస్తుంది. జుట్టు రాలడం కూడా తగ్గిపోతుంది.

చన్నీటి స్నానాలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ గుండె జబ్బులు కలవారికి ఈ అలవాటు ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. చన్నీటితో అకస్మాత్తుగా గుండె కొట్టుకునే వేగం పెరుగుతుందని, ఇది గుండె జబ్బులు ఉన్న వారికి ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. ఆస్తమా, ఇతర ఊపిరితిత్తుల సమస్యలు ఉన్న వారికి కూడా చన్నీటి స్నానాలు నిషిద్ధమని చెబుతున్నారు.

# పరీక్షకు నిలబడితేనే ఫలితం కనిపిస్తుంది

దర్శనమాత్రం చేతనే దారిద్ర్యాన్ని ... దుఃఖాన్ని దూరం చేస్తోన్న మాణిక్య ప్రభువు గురించి ఆ నోటా ఈ నోటా అంతటా ప్రచారమవుతుంది. దాంతో ఆయన అనుగ్రహాన్ని కోరుతూ వచ్చే భక్తుల సంఖ్య అంతకంతకు పెరగసాగింది. ఈ నేపథ్యంలోనే కొందరు భక్తులు మాణిక్య ప్రభువును అమితంగా ఆరాధిస్తూ ఆయన దగ్గర ప్రత్యేకమైన గుర్తింపును పొందుతారు. వాళ్లలో తన మాటపట్ల పూర్తి విశ్వాసం గల వాళ్లెవరో తెలుసుకోవాలని ప్రభువుల వారు నిర్ణయించుకుంటారు.

అనుకున్నదే తడవుగా తన భక్తుడైన ఓ తాశీల్దారును ఆయన ఎంచుకుంటారు. అదే సమయంలో ఆ తాశీల్దారు తాను వసూలు చేసిన పన్నులను హైదరాబాద్ నవాబుకు అందజేయడానికి వెళ్తున్నట్టుగా ఆయనతో చెబుతాడు. ఆ సొమ్మును తనకి ఇచ్చి వెళ్లమని ప్రభువుల వారు అడగడంతో, ఎంత మాత్రం ఆలోచించకుండా ఆ సొమ్మును అక్కడే వుంచి స్వామివారి ఆశీర్వాదం తీసుకుని వెళ్లిపోతాడు.

ఆ సొమ్మును నవాబుకు అందజేయకపోతే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందో తెలిసిన అక్కడి వాళ్లు ఆయన ధోరణికి ఆశ్చర్యపోతారు. ఈ విషయం గ్రామమంతా పాకిపోవడంతో నవాబు మనుషులు వచ్చి ఆ తాశీల్దారును తీసుకు వెళ్లడం ఖాయమని భావించి ఆయన ఇంటిదగ్గరే కూర్చుంటారు. మాణిక్య ప్రభువు వుండగా తనకి అలాంటి పరిస్థితి ఎదురుకాదని ఆ తాశీల్దారు ధైర్యంగా వుంటాడు.

ఇక పన్నులను చెల్లించే సమయానికి తాశీల్దారు పంపించారంటూ ఓ వ్యక్తి హైదరాబాద్ వచ్చి నవాబు సమక్షంలో ఆ సొమ్మును జమచేసి వెళ్లి పోతాడు. ఈ విషయం తెలిసిన తాశీల్దారు ఆశ్చర్యపోతాడు. ఆయన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కూడా తేలికగా ఊపిరి పీల్చుకుంటారు. తాను పెట్టిన పరీక్షలో తన భక్తుడు నెగ్గాడని ప్రభువుల వారు సంతోషిస్తూ వుండగా, గురువు పట్ల తనకి గల విశ్వాసం నిజమైనందుకు ఆ భక్తుడు మురిసిపోతాడు ... మనసులోనే ప్రభువుల వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటాడు.

# అచెంచలమైన విశ్వాసమంటే అదే !

భగవంతుడు వస్తాడు ... తనని రక్షిస్తాడు అనే భక్తుల అచెంచలమైన విశ్వాసమే వారిని కాపాడుతూ వచ్చిన సందర్భాలు ఎన్నోవున్నాయి. భగవంతుడి పట్ల అంతటి అసమానమైన నమ్మకాన్ని ప్రదర్శించిన మహా భక్తులలో ఒకరుగా 'రామదాసు' కనిపిస్తాడు. ప్రభుత్వానికి చెల్లించవలసిన సొమ్ముతో, తన అనుమతి లేకుండా ఆలయాన్ని నిర్మించిన రామదాసును గోల్కొండ చెరసాలలో బంధిస్తారు.

రామదాసును చిత్రహింసలకు గురిచేస్తున్నారని తెలిసి, భార్య కమల తల్లడిల్లిపోతుంది. నవాబు భార్యను కలుసుకుని ఆయనకి నచ్చజెప్పమని కోరుతుంది. నవాబుకి నచ్చజెప్పడం కష్టమని భావించిన ఆయన భార్య, రామదాసును రహస్యంగా అక్కడి నుంచి తప్పించాలని నిర్ణయించుకుంటుంది. ఒక రాత్రివేళ ఆయన కారాగారంలోకి ప్రవేశించిన చెలికత్తె, అక్కడి నుంచి వెంటనే పారిపోవలసిందిగా కోరుతుంది. అలా ప్రాణాలపట్ల తీపితో పారిపోతే, తన రాకపట్ల తన భార్య కూడా ఆనందాన్ని వ్యక్తం చేయదని అంటాడు రామదాసు. తను పారిపోవడం వలన రామ భక్తులందరికీ ఆయనపై నమ్మకం లేకుండా పోతుందనీ, అలా జరగడానికి తాను ఎన్నడూ ఇష్టపడనని చెబుతాడు. అహల్యకి శాప విమోచనం కలిగించిన రాముడు ... శబరి ఎంగిలి పండ్లు తిన్న రాముడు ... గుహుడిని గుండెలకి హత్తుకున్న రాముడు తనని కాపాడకుండా ఎలా ఉంటాడని అడుగుతాడు.

ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న రాముడు ... కష్టాల్లో వున్న ఎంతోమందిని ఆదుకున్న రాముడు తన విషయంలో నిర్లిప్తంగా ఉండటానికి అవకాశమే లేదని అంటాడు రామదాసు. తన రాముడు తనని కాపాడటానికి తప్పకవస్తాడనే నమ్మకం ఉందనీ, ఆయన విడిపిస్తేనే తప్ప తాను ఆ చెరసాల నుంచి బయటికిరానని తేల్చి చెబుతాడు. అలా భగవంతుడిపై అపారమైన విశ్వాసాన్ని కలిగివుండి, ఆయనే స్వయంగా దిగివచ్చేలా చేసిన రామదాసు తన జీవితాన్ని చరితార్థం చేసుకున్నాడు.

# మీ కంటిచూపు బలహీనంగా ఉందా?

"సర్వేంద్రియానాం నయనం ప్రధానం" అన్నారు. కళ్లు ఆరోగ్యంగానూ, కంటి చూపు మెరుగ్గానూ ఉంటే చాలా జీవితంలో చాలా ఇబ్బందులు తప్పుతాయి. కానీ నేటి కాలంలో కంటి చూపు బలహీనంగా ఉన్నవారే ఎక్కువ. చిన్న వయసులోనే కళ్లద్దాలు పెట్టుకుని కనిపించేవారు ఎక్కువ. ఫోన్, టీవీ, కంప్యూటర్.. మొదలైన స్క్రీన్ టైం ఎక్కువ కావడం వల్ల కంటి చూపు బలహీనం అవుతుంది. కంటి చూపుకు అవసరమైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల కూడా కంటి చూపు బలహీనంగా ఉంటుంది. కంటిచూపు పదునుగా ఉండాలన్నా, గ్రద్ద లాంటి చూపు సొంతం కావాలన్నా కింది ఆహారాలు తీసుకోవాలి.

**పచ్చని ఆకుకూరలు..**

ఆకుకూరలు తింటే కంటి చూపు మెరుగ్గా ఉంటుందని అంటారు. లుటిన్, జియాక్సంతిన్ అని పిలువబడే యాంటీ ఆక్సిడెంట్లు ఆకుపచ్చ కూరగాయలలో కనిపిస్తాయి. ఇవి సూర్యుడి హానికరమైన కిరణాల నుండి కళ్లను రక్షించడంలో సహాయపడతాయి.




**వాల్నట్స్**..వాల్నట్స్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వాల్నట్స్ లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కళ్ల వాపులు తగ్గించడంలో సహాయపడతాయి. రెటీనాకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. రోజూ నానబెట్టిన వాల్నట్స్ ను తింటూ ఉంటే కంటి చూపు బలపడుతుంది.

**చిలగడదుంపలు..**

చిలగడదుంపలను స్వీట్ పొటాటో అంటారు. చిలకడదుంపలలో బీటా కెరోటిన్ ఉంటుంది. ఇది కళ్లకు చాలా మేలు చేస్తుంది. కళ్లు పొడిబారడాన్ని ఇది తగ్గిస్తుంది. కంటి చూపును బలంగా ఉంచుతుంది.

ఈ ఆహారాలు తీసుకోండి.. అధిక కొలెస్ట్రాల్



తగ్గిపోతుంది..!

**గుడ్లు**..గుడ్లలో కంటికి ఆరోగ్యం చేకూర్చే లూటిన్, జియాక్సంతిన్ లతో పాటూ విటమిన్-ఎ, జింక్ కూడా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

**నారింజ**..నారింజ పండ్లలో అధిక మొత్తంలో విటమిన్-సి ఉంటుంది. ఇది కంటి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కంటి సమస్యలు నివారించడంలో సహాయ పడుతుంది. కంటి చూపును బలంగా మారుస్తుంది.

**బాదం**..బాదం పప్పు కూడా కంటి చూపును పదును చేస్తుంది. బాదం పప్పు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కంటి కణాలను రక్షించడంలో సహాయపడుతుంది.

# వయసును తగ్గించే వ్యాయామం

రోజులు ఎంతో వేగంగా గడిచిపోతూ ఉంటాయి. చూస్తూ ఉండగానే వయసు మీద పడి, వృద్ధాప్యం చేరువైపోతుంది. కాబట్టి ఆలోగానే శారీరానికి ఫిట్‌నెస్ అలవాటు చేయాలి. అందుకోసం....

కార్డియో వేగంగా లాభాలనందించే డే ట్రెనింగ్ లాంటిది. కాబట్టి కార్డియోతో నేటి నుంచే క్యాలరీలను ఖర్చు చేయడం మొదలుపెట్టండి.



వెయిట్ లిఫ్టింగ్ అనేది దీర్ఘకాలపు రాబడి కోసం మనం పెట్టుబడే పెట్టుబడి లాంటిది. కాబట్టి మెటబాలిజంను పెంచి, విశ్రాంతి దశలో సైతం క్యాలరీల ఖర్చుకు తోడ్పడే వెయిట్ లిఫ్టింగ్ సాధన చేయాలి.

పిండిపదార్థాలతో మనం బరువు పెరగడం. అదనపు క్యాలరీలతో బరువు పెరుగుతాం. కార్బ్స్‌తో శక్తి సమకూరి, కండరాలు బలపడతాయి. కాబట్టి ఆహారంలో సరిపడా కార్బ్స్ ఉండేలా చూసుకోవాలి.

వెయిట్ లిఫ్టింగ్‌తో సహజసిద్ధంగా మానసిక కుంగుబాటు తగ్గుతుంది.

విపరీతంగా వ్యాయామాలు చేస్తే ఒళ్లు నొప్పులు తప్పవు. ఈ నొప్పులు ఫిట్‌నెస్‌కు సూచనలు కావు.

ఆకలిని బ్లాక్ కాఫీ తో చంపవచ్చు.

నీళ్లతో మరింత మెరుగ్గా ఆకలిని చంపవచ్చు.

ఆహారం పరిమాణం మనం కనిపించే తీరును ప్రభావితం చేస్తే, ఆహారం నాణ్యత మన భావోద్వేగాలను ప్రభావితం చేస్తుంది.

పీనట్ బటర్‌లో మాంసకృత్తులు మేలైనవి కావు. దాన్లో ప్రొటీన్ కంటే ఎక్కువగా పిండి పదార్థాలు, కొవ్వులు ఉంటాయి.

శీతల పానీయాలు , వంటనూనెలతో ఎక్కువ క్యాలరీలు శరీరంలోకి చేరిపోతూ ఉంటాయి. కాబట్టి వాటిని పరిమితం చేయాలి.

నిద్రలేమి ఆకలిని, స్ట్రెస్ హార్మోన్లను పెంచుతుంది. దాంతో కొవ్వును కరిగించడం కష్టమవుతుంది.

# చార్‌ధామ్ యాత్రలో కేదార్‌నాథ్ ఆలయ విశిష్టతలు



హిందూ పంచాంగం ప్రకారం, అక్షయ తృతీయ శుభ సందర్భంలో కేదార్‌నాథ్ ఆలయ తలుపులు తెరచుకున్నాయి. ద్వాదశ జ్యోతిర్లాంగాలలో ఒకటైన కేదార్‌నాథ్ సముద్ర మట్టానికి 3,583 అడుగులో ఎత్తులో మందాకినీ నది పక్కన ఉంది. ప్రపంచంలోని శివుడి ప్రత్యేకమైన ఆలయాల్లో ఇది కూడా ఒకటి. శివయ్య భక్తులకు అత్యంత ఇష్టమైన ప్రదేశాల్లో ఇదొకటి. ఈ ఆలయాన్ని మొట్టమొదటి సారిగా దర్శించుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీనే కావడం విశేషం. భారత హిమాలయాల్లోని కేదారీనాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యుమునోత్రిని చార్‌ధామ్ యాత్ర అంటారు. చరిత్రను పరిశీలిస్తే సుమారు 1200 సంవత్సరాల క్రితం ఛార్ ధామ్ యాత్రకు శ్రీకారం చుట్టారు. అప్పటినుంచి ప్రతి ఏటా ఈ తీర్థయాత్ర సంప్రదాయం నిరాటంకంగా కొనసాగుతోంది. ఈ యాత్రకు ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే యాత్రికులు ఏప్రిల్-మే నెలల్లో తెరిచే ఉంచే ఈ నాలుగు పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటారు. దీపావళి తర్వాత చలికాలంలో ఎముకలు కొరికే చలి, విపరీతమైన మంచు కారణంగా ఈ ఆలయ తలుపులను మూసేస్తారు. ఈ నేపథ్యంలో

**కేదారం అంటే..**

ద్వాపర యుగంలో ఈ ఆలయాన్ని పాండవులు నిర్మించినట్లు పురాణాలు తెలియజేస్తున్నాయి. క్రీస్తు శకం 8వ శతాబ్దంలో ఆది గురు శంకరాచార్యులు ఇక్కడ నివసించాడు. ఆయన సమాధి కూడా ఇక్కడ ఉంది. కేదారం అంటే పొలం అని అర్థం. కేదారీనాథ్ ఆలయంలోని శివ లింగం త్రిభుజాకారంలో ఉంటుంది. మహాభారత యుద్ధం ముగిసిన తర్వాత వేదవ్యాసుడి సూచనతో పాండవులు కేదార్‌నాథ్‌లో శివలింగాన్ని ప్రతిష్ఠించినట్లు మహాభారతం తెలియజేస్తుంది. గుప్త కాశీలో శివుడు నంది రూపంలో దర్శనమిస్తాడు. కేదారీశ్వరుని దర్శనం చేసుకుంటే విమోచనం లభిస్తుందని నమ్ముతారు. కేదారీనాథ్ ఒక్కటే కాదు, మహాశివుడి శరీర భాగాలు వివిధ ప్రాంతాల్లో వివిధ రూపంలో దర్శనమిస్తాయి.

**కేదార్‌నాథ్ యాత్రకు ఎలా చేరుకోవాలంటే..**

మన దేశంలో కేదార్‌నాథ్ యాత్ర నిజంగా హరిద్వార్ లేదా రిషికేశ్ నుంచి ప్రారంభమవుతుంది. ఈ ప్రాంతాలకు సమీపంలో రైలు సౌకర్యం అందుబాటులో ఉంది. లేదా బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్‌లో వెళ్లొచ్చు. అంతేకాదు విమాన సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ యాత్రకు వెళ్లాలనుకునే వారు ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్ నుంచి టికెట్లను బుక్ చేసుకోవచ్చు. అంతేకాదు ఛార్‌ధామ్ యాత్రకు వెళ్లాలనుకునే వారు కచ్చితంగా ఆన్‌లైనులో రిజిస్టర్ చేసుకోవాలి. **ఎత్తైన పర్వత ప్రాంతంలో..**

కేదారీనాథ్ శివుడి వెనుక భాగం. రుద్రనాథ్ ఈశ్వరుడి ముఖ భాగం... ఇక్కడ శివుడు నీలకంఠుడిగా పూజలందుకుంటున్నాడు. కపిలేశ్వర్‌లో తల, శిరోజాలు, తుంగనాథ్‌లో చేతులు, మధ్యమహేశ్వరంలో పొట్ట భాగం పూజలందుకుంటాయి. ఉత్తరాఖండ్‌లోని చొరాబరి హిమాలయ పర్వత సానువుల్లో కేదారీశ్వరుడు కొలువున్నాడు. అత్యంత విశిష్టమైన ఈ దేవాలయం ఏడాదిలో ఆరు మాసాలు మాత్రమే తెరచి ఉంటుంది. మిగతా ఆరు నెలలు పూర్తిగా మంచుతో నిండిపోతుంది. ఆలయం మూసిన తర్వాత ఆరు నెలలు పాటు ఉఖీ మఠ్‌లో పూజలు నిర్వహిస్తారు.

కేదార్‌నాథ్ వెళ్లాలనుకునే వారు కనీసం వారం రోజుల సమయం తీసుకోవాలి. ఇక్కడికి వెళ్లాలనుకునే వారు హెూటల్స్, రూమ్స్, ధర్మశాలలు, గెస్ట్ హౌసెస్‌ను ముందుగా బుక్ చేసుకోవాలి. ఎందుకంటే మనం రెగ్యులర్‌గా వెళ్లే టూరిస్టు ప్రాంతాల్లో అన్ని సదుపాయాలు ఉంటాయి. కానీ ఇక్కడ ఎలాంటి సదుపాయాలు లేవు. అందుకే అన్నింటినీ ముందుగా బుక్ చేసుకోవాలి. అలాగే కేదార్‌నాథ్ వెళ్లే ప్రయాణికులందరూ టార్చ్, అదనపు బ్యాటరీ, మొబైల్ ఛార్జర్, ప్రథమ చికిత్స వస్తు సామాగ్రి, వాటర్ బాటిల్స్ మీ దగ్గర ఉంచుకోవాలి. అలాగే రెయిన్ కోట్, స్వెటర్లు కచ్చితంగా ఉంచుకోవాలి. ఎందుకంటే ఇక్కడి వాతావరణం మారుతూ ఉంటుంది. అలాగే కచ్చితంగా నగదు దగ్గర ఉంచుకోండి. అక్కడ ఆన్ లైన్ లావాదేవీలు చేయడం కష్టంగా ఉంటుంది.

**అదనపు జాగ్రత్తలు తీసుకోవాలి..**

కేదార్‌నాథ్ వెళ్లాలనుకునే వారు ఆరోగ్య పరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఎందుకంటే హిమాలయాల్లో అత్యంత ఎత్తైన పర్వతాల్లో కేధార్‌నాథ్ దేవాలయం ఉంటుంది. ఈ ఆలయానికి చేరుకోవడానికి సుమారు 16 కిలోమీటర్లు కాలినడకన బయలుదేరాలి. అందుకే ప్రయాణాన్ని ప్రారంభించడానికి ముందే వాతావరణం చెక్ చేసుకోవాలి. అలాగే షుగర్ లేదా బిపి ఉన్న వారంతా అదనపు మెడిసిన్ దగ్గర ఉంచుకోవాలి.

# ఈ ఆహారాలు తింటున్నారా?

**వేయించిన ఆహారాలు..**

సమోసాలు, పకోడాలు, వడలు వంటి డీప్ ఫ్రై ఆహారాలు తీసుకోవడం వల్ల బ్యాడ్ కొలెస్ట్రాల్ పెరుగుతుంది. వీటిలో ట్రాన్స్ ఫ్యాట్, సంతృప్త కొవ్వుల పరిమాణం ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా బ్యాడ్ కొలెస్ట్రాల్ పెరగడానికి కారణం అవుతాయి.



శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి సంతృప్త కొవ్వులు ప్రధాన కారణం అవుతాయి. సంతృప్త కొవ్వులను ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె మీద చెడు ప్రభావం పడుతుంది.

**ప్రాసెస్ చేసిన మాంసం..**

సాసేజ్ లు, హాట్ డాగ్ లు, బేకన్ వంటి ప్రాసెస్ చేసిన మాంసాలలో సంతృప్త కొవ్వులు, సోడియం అధికంగా ఉంటాయి. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. జుట్టు బాగా రాలుతోందా? అసలు కారణాలు ఇవే..!

**బేకరీ ఉత్పత్తులు..**

పేస్ట్రీలు, కేకులు, కుకీలు, డోనట్స్, పఫ్,పిజ్జా, బర్గర్ వంటి వాటిలో అధిక మొత్తంలో ట్రాన్స్ ఫ్యాట్, సంతృప్త కొవ్వులు ఉంటాయి.


**ఫుల్ ప్యాట్ మిల్క్..**

ఎక్కువగా కొవ్వు ఉన్న పాలు, వెన్న, క్రీమ్ వంటి పాల ఆధారిత ఆహారాలలో సంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది.

# చలికాలంలో ఫిట్‌గా ఉండాలంటే

చలికాలంలో బరువు తగ్గాలన్నా.. శారీరక, మానసిక ఫిట్‌నెస్ ఉండాలన్నా.. కాస్త సవాళే. మిగతా సీజన్‌లా ఉదయాన్నే నిద్రలేవటం కష్టం. ఈ కష్టమైన పరిస్థితుల మధ్య స్మార్ట్‌గా వ్యవహరిస్తే ఫిట్‌నెస్‌తో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చు.

చలికాలంలో వర్కవుట్స్ చేయకుండా ఉదయాన్నే నడక, రన్నింగ్ చేయటం వల్ల ఉపశమనం పొందుతారు. రక్తప్రసరణ సాఫీగా జరగటమే కాకుండా నిద్రమత్తు వదులుతుంది. జాగింగ్ తర్వాత శరీరాన్ని స్ట్రెచ్ చేయటం చేయాలి. ఎలాంటి గాయాలపాలు కాకుండా జాగ్రత్తగా స్ట్రెచ్ చేసుకోవాలి. ఇక సూర్యనమస్కారాలు చేయటం కూడా మంచిది. దీని వల్ల విటమిన్-డి శరీరానికి అందుతుంది. ఒత్తిడి ఉండే మాత్రం కచ్చితంగా మెడిటేషన్ చేయటం మంచిది. దీని వల్ల మెంటల్లీ బ్యాలెన్స్ అవుతారు. ప్రశాంతత వస్తుంది.



చలికాలంలో దగ్గులు, ఇతర సీజనల్ సమస్యలు ఎదురవుతాయి. అందుకే సూప్స్, గ్రీన్‌టీ లాంటివి వేడివేడిగా తీసుకోవాలి. ఏదైనా సరే తాజా ఆహారం తినటం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. యోగాకి అధిక సమయం కేటాయించడం, సోషల్ మూవింగ్ ఉండటం వల్ల ఉపశమనం పొందుతారు. చలికాలంలో శరీరం యాక్టివ్‌గా ఉండాలంటే ఫిట్‌నెస్ తప్పనిసరి. సరైన నిద్ర, తాజా ఆహారం తిన్నప్పుడే ఫిట్‌గా ఉంటారు.

## విశాఖ ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీ గా మార్చాలి - ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం నోవొటెల్‌లో ఈవీ ఛార్జింగ్ పాయింట్లను ఎంపీ శ్రీభరత్ ప్రారంభించారు. యుఆర్‌జెడ్‌జెడ్‌ఎ కంపెనీ వారు ఏర్పాటు చేసిన ఈ ఛార్జింగ్ పాయింట్లు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు సహాయపడతాయని ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, ఎలక్ట్రిక్ వాహనాలు వాడకం పెరగడం వల్ల వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విశాఖపట్నంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం మరింతగా పెరగాలని ఆకాంక్షించారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు సుశీల్ రెడ్డి అనే వ్యక్తి దాదాపు 8000 కిలోమీటర్ల (ముంబై నుండి కన్యాకుమారి, అనంతరం విశాఖపట్నం, తిరిగి ముంబై వరకు) ఎలక్ట్రిక్ వాహనంపై ప్రయాణం చేస్తున్నారు. ఈ ప్రయత్నం ఎలక్ట్రిక్ వాహనాలపై అవగాహన పెంపొందించేందుకు తీసుకున్న గొప్ప అడుగు అని ఎంపీ శ్రీభరత్ అభినందించారు.

ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణాన్ని రక్షించడం, భవిష్యత్తు తరాల కోసం శుభ్రపపంచాన్ని అందించడం మనందరి బాధ్యత అని ఎంపీ శ్రీభరత్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## విదేశీ క్రీడలకూ స్థానికంగా విశేష ప్రాచుర్యం

### పికిల్ బాల్ గ్రౌండ్ ను ప్రారంభించిన గంటా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విదేశాల్లో ప్రాచుర్యం పొందిన పికిల్ బాల్ క్రీడను విశాఖలో ప్రారంభించడం ఆహ్వానించదగ్గ పరిణామమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎండాడలో రాడిసన్ బ్లూ ఎదురుగా అత్తిలి స్పోర్ట్స్ అకాడమి ఏర్పాటు చేసిన పికిల్ బాల్ గ్రౌండ్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. అధునిక ప్రపంచంలో కొత్త క్రీడలు జీవం పోసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఆరేళ్ల పిల్లల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకూ ఆడేట్టు డిజైన్ చేసిన పికిల్ బాల్ తొందర్లోనే డిమాండ్ ఉన్న క్రీడగా మారే అవకాశముందని చెప్పారు. గంటా శ్రీనివాసరావు, జనసేన భీమిలి ఇంచార్జీ పంచకర్ల సందీప్, నిర్వాహకుడు డాక్టర్ శశి కిరణ్ కొంతసేపు పికిల్ బాల్ ఆడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సిహెచ్.గోపీ, మొల్లి లక్ష్మణరావు, నొడగల అప్పారావు, శఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళా వేదిక శతాధిక కవితోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ. ప్రతాప్ సారథ్యంలో జాతీయ కన్వీనర్ కొల్లి. రమావతి పర్యవేక్షణలో ఉత్తరాంధ్ర శ్రీశ్రీ కళా వేదిక అధ్యక్షుడు మహ్మద్ రఫీ (ఈవేమన)ముఖ్య అతిథిగా విచ్చేసారు. స్థానిక అనకాపల్లి గౌరీ గ్రంధాలయం లో ఈనెల 29వ తేదీన జరుగబోవు శతాధిక కవిసమ్మేళనం బ్రోచర్ ను ఉత్తరాంధ్ర శ్రీ శ్రీ కళా వేదిక అధ్యక్షులు వేమన కవితామయం ఫౌండర్ మహ్మద్ రఫీ (ఈవేమన),అనకాపల్లి శ్రీశ్రీ కళా వేదిక అధ్యక్షుడు జి.ఎల్.ఎన్ శాస్త్రి ఆవిష్కరణ చేశారు. కవులందరూ ఈ కవిసమ్మేళనం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం (మన్యం జిల్లా) శ్రీశ్రీ కళా వేదిక అధ్యక్షులు పాలక. దేవానంద్, అనకాపల్లి శ్రీశ్రీ కళావేదిక కార్యదర్శి. ఎం.వి. ధర్మారావు, గుంటూరు శ్రీశ్రీ కళావేదిక ఉపాధ్యక్షులు బుర్రి. కుమార్ రాజు లు పాల్గొన్నారు.

## ఆచార్య దేవోభవ జాతీయ పురస్కారం అందుకున్న పంతుల లలిత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ముప్పయ్ రెండు సంవత్సరాలు బయాలజీ, కెమిస్ట్రీ, ఇంగ్లీష్ ఉపాధ్యాయినిగా పొలాక్స్, లిటిల్ ఏంజిల్స్ పాఠశాలల్లో పని చేసి, ప్రస్తుతం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలాజికల్ సైన్సెస్- న్యూ ఢిల్లీ వారి విశాఖ శాఖలో జ్యోతిష్య అధ్యాపకురాలిగా పని చేస్తున్న విశాఖ వాసి పంతుల లలిత జాతీయ అవార్డు అందుకున్నారు. విశాఖంట్నం నుండి ఎంపిక అయిన ఏకైక ఉపాధ్యాయిని ఆమె. కలాం విజన్- యువ తేజం ట్రస్ట్ వారి నిర్వహణలో తిరుపతిలోని జీవకోన వున్న విశ్వం పాఠశాలలో జరిగిన ఆచార్య దేవోభవ జాతీయ పురస్కార సంబరంలో ఇద్దరు భారత రాష్ట్రపతులైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మరియు వి.వి గిరి గారి మనుమడైన విశిష్ట వ్యక్తి డా. సుబ్రహ్మణ్య శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యి ఉపాధ్యాయులకు పురస్కార ప్రదానం చేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణగారి 137వ జన్మదినం సందర్భంగా ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు నుండి 137 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఆచార్య దేవో భవ జాతీయ పురస్కారాన్ని అందుకున్న పంతుల లలితగారికి పలువురు పెద్దలు అభినందనలు తెలియజేశారు. అరవై నాలుగు సంవత్సరాల వయసులో కూడా ఇటు ఉచిత జ్యోతిష్య పాఠాలు చెబుతూ, అటు సినిమాల్లో, సీరియల్స్ ల్లో నటిస్తున్నారు. యువకులు, సేవాగుణ సంపన్నులు, చిన్న వయసులోనే పది మందికి మంచి చేయాలనే తపన గలిగిన డాక్టర్ కరీముల్లా గారు మంచి ఆలోచనతో ఇంత మంది ఉపాధ్యాయులను ఒక చోటికి చేర్చి సన్మానించడం అమోఘం. శ్రీయుతులు సుబ్రమణ్య శర్మగారు తమ విలువైన సందేశాన్ని అందించారు. పంతుల లలితకి అభినందనలు.

## యాదవ సంఘం అధ్యక్షుడు ఒమ్మి సన్యాసిరావు పుట్టిన రోజు వేడుకలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, విశాఖ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు 59,వ పుట్టినరోజు వేడుకలు తోటగురువు ఎర్ని దుర్గమాంబ గుడి వద్ద గల కల్యాణ మండపములో ఘనంగా జరిగినవి ఈ వేడుకలకు ముఖ్య అధిధులుగా, విశాఖ పార్లమెంట్ సభ్యులు, మరియు గీతం విద్యా, వైద్య సంస్థల అధ్యక్షులు శ్రీ భరత్, విశాఖ తూర్పు శాసన సభ్యులు, శ్రీవెలగపూడి రామకృష్ణ బాబు హాజరై ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన రక్తధానశిబిరం ను ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించిరి అలాగే పెద మహిళలకు 200,మందికి చీరలు పంపిణి చేశారు. ఆరిలోవ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువు చున్న విద్యార్థు లంద రికి నోట్ బుక్స్ పంపిణి చేస్తామని చెప్పారు. సన్యాసి రావుని టీడీపీ నాయకులు, జిల్లా యాదవ సంఘము నాయకులు, జనసేన, బీజేపీ, నాయకులు ఘనంగా సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. రక్తదానశిబిరంలో 80 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో, వార్డు ఇంచార్జి, ఒమ్మి అప్పలరాజు, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, బుడుమూరు గోవింద్ వార్డు అధ్యక్షులు, గాడి సత్యం, పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి పోలరావు, సెక్రటరీ ఏడువాక సన్యాసి రావు, వార్డు అధ్యక్షులు, ముగడ రాజారావు, పాత్రకొండ ధర్మారావు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం అధ్యక్షులు ఒమ్మి రామరాజు ఆధ్వ ర్యంలో వికలాంగులు కలసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. జిల్లా యాదవ సంఘం నాయకులు, అభిమా నులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎం.వి.వి. సిటీలో సమస్యలు పరిష్కరిస్తా




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో అతి పెద్ద గేటెడ్ కమ్యూనిటీ మధురవాడ ఎం.వి.వి.సిటి ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. జీవీఎంసీ నుంచి బల్క్ వాటర్ అందించడానికి చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు. ఎం.వి.వి. సిటిలో ఏర్పాటు చేసిన వినాయక చవితి సంబరాల కార్యక్రమంలో మాట్లాడుతూ భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత మధురవాడ ప్రాంతం హైదరాబాద్ లోని గచ్చిబౌలి, మాదాపూర్ లా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఎన్నికల్లో అభివృద్ధి కోరుకున్న నియోజకవర్గ ప్రజలు 92 వేల భారీ మెజారిటీతో గెలిపించి తన బాధ్యతను మరింత పెంచారన్నారు. తన ప్రత్యర్థికి తన మెజారిటీ కంటే తక్కువ ఓట్లు వచ్చాయని, ఇంత నమ్మకం ఉంచిన ప్రజలకు అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని తెలియజేశారు. ఎం.వి.వి. సిటి యూత్ క్లబ్ అధ్యక్షుడు కాకర్లపూడి వంశీ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత గేటెడ్ కమ్యూనిటీలోని సమస్యల పరిష్కారం బాధ్యతగా చెప్పడం గంటా శ్రీనివాసరావు మంచితనానికి నిదర్శనమని చెప్పారు. ఈ సందర్భంగా ఎం.వి.వి సిటి యూత్ క్లబ్ లోగోను గంటా ఆవిష్కరించారు. ఈటీవి జబర్ దస్త్ ఫేం ఆధ్వర్యంలో వినోద కార్యక్రమం జరిగింది. అంతకుముందు వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని, వినాయక విగ్రహాన్ని సతీ సమేతంగా దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎం.వి.వి. సిటి ఫ్లాట్ ఓనర్స్ అసొసియేషన్ అధ్యక్షుడు వంగూరి కిషోర్, యూత్ క్లబ్ ప్రతినిధులు పిల్ల మూడి రాంకీ, రఘునాథ్ మహాపాత్రో పాల్గొన్నారు.

## రామ్ కి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి... సిఐటియు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** రామ్ కి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ. భరణికం మధ్య వున్న మొల్లోడు గెడ్డ లో రాంకీ యాజమాన్యం ఫార్మా వ్యర్థ రసానికి జలాలను విడుదల చేసి ప్రజల ప్రణాలతో చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు ఆదివారం. గని శెట్టి గెడ్డ ప్రాంతాన్ని పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాంకీ యాజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వ్యర్థ రసానికి జలాలను విడుదల చేసి భూగర్భ జలాల నాశనానికి కారణమవుతుందని ఇప్పటికే మొల్లేటి గెడ్డ తీవ్రమైన కాలుష్యం ఉందని పొ ల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు నివేదిక ఇచ్చిన ప్రభుత్వం చర్యలు చేపట్టలేదని అన్నారు. జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడంతో నాలుగు రోజులు పాటు ట్యాంకర్ ద్వారా వ్యర్థ రసానికి జలాలను తరలించి రాంకీ యాజ మాన్యం చేతులు దులుపుకుందని మండిపడ్డారు ప్రభుత్వం గెడ్డ లో ఉన్న వ్యర్థ జలాలను పూర్తిగా తొలగించి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాలను పర్యావరణాన్ని కాపాడాలని గని శెట్టి డిమాండ్ చేశారు ఇప్పటికే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారని అయినా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు.వెంటనే వ్యర్థ జలాలు తరలించకపోతే ప్రజా ఆగ్రహానికి రాంకీ యాజమాన్యం గురి కావలసి ఉంటుందని గని శెట్టి హెచ్చరించారు.

## వరద బాధితుల కోసం దివీస్ భారీ విరాళం



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** కృష్ణా నదికి కనీవినీ ఎరుగని రీతిలో సంభవించిన వరదల కారణంగా దెబ్బతిన్న బాధితులను ఆదుకునేందు కు దివీస్ సంస్థ భారీ విరాళంతో ముందుకు వచ్చింది. దివీస్ సిఈఓ దివి కిరణ్ హైదరాబాదులో మంత్రి నారా లోకేష్ ను కలిసి ఐదు కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. ఈనెల 1 నుంచి 8వ వరకు వరద బాధితులకు ఆహారాన్ని అందజేసేందుకు గాను అక్షయపాత్ర ఫౌండేషన్ కు మరో రూ. 4.8 కోట్లను దివీస్ సంస్థ అందజేసింది. మొత్తంగా రాష్ట్రంలో వరద బాధితుల కోసం 9.8 కోట్ల రూపాయల విరాళాన్ని అందించిన దివీస్ సంస్థను మంత్రి నారా లోకేష్ అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుతో వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్న దాతలకు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## బాలకృష్ణ ,ఎన్టీఆర్ ఫ్యాన్స్ నూతన కార్యవర్గ ఎన్నికలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణ బాలకృష్ణ, ఎన్టీఆర్ ఫ్యాన్స్ కార్యవర్గ ఎన్నికలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఉన్న శ్రీ నాగ దుర్గమ్మ గుడి వద్ద సంఘ గౌరవ అధ్యక్షులు పొలిమేర నాయుడు అధ్యక్షతన జరిగాయి. స్నేహపూర్వక వాతావరణం లో జరిగిన ఎన్నికల్లో పట్టణ బాలకృష్ణ ఫాన్స్ నూతన అధ్యక్షులుగా మల్ల సంతోష్, ఉపాధ్యక్షులు కాంద్రేగుల సతీష్ , ప్రధాన కార్యదర్శిగా విల్లూరి అప్పలనాయుడు, సంయుక్త కార్యదర్శి మొల్లి రమణ, కోశాధికారిగా దూలం ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులకు గౌరవ అధ్యక్షులు పొలిమేర నాయుడు సంఘ విధివిధానాలను సభ్యులందరికీ వివరించారు. ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణ సినీ రంగ ప్రవేశం జరిగి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తామని నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫ్యాన్స్ పెతకంశెట్టి శ్రీనివాసరావు మల్ల గణేష్ బోడి వెంకటరావు కరణం శ్రీనివాసరావు, వేగి వెంకటరావు, మొల్లి రమణ, గొంప మహేష్ ,బుద్ధ భీమేష్, బొడ్డేడ అయ్యప్ప ,బుద్ధ లక్ష్మీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ దివ్యకు వైఎస్సార్సీపీ నేతల శుభాకాంక్షలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన టి.దివ్యను నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘురామ చంద్రరావు, వైఎస్సార్సీపీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ స్టేషన్ కు మహిళా ఎస్ఐ రావడం ఇదే తొలిసారని. ఇప్పటి వరకూ చాలా మంది ఎస్ఐలు మారినా ఎన్నడూ మహిళా ఎస్ఐలు రాలేదన్నారు. మొట్టమొదటి సారిగా వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. మహిళా ఎస్ఐలు స్టేషన్ అధికారులుగా రావడం వలన మహిళల సమస్యలు సత్వరం పరిష్కారం కావడానికి ఆస్కారం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు యర్రా శ్రీనివాసరావు, యర్రా నాగేశ్వరరావు, యలమంచిలి ఎస్వీ రామణారావు, అప్పన కృష్ణ, లంక లోవనారాయణ, వాసం లోవ, లంక శివ, యర్రా బాబులు, అప్పన చిన్ని, గొంతిన సూరిబాబు, చేపూరి కృష్ణ, తురంగల చిన్న, గాజుల లోవ, కూనిశెట్టి యేసు, అప్పన చిన రమణ, కూనిశెట్టి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## జీకే ఫౌండేషన్ గణపతిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ గణపతి నీలాంబ యూత్ అసోసియేషన్ జీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కమిటీ ఆహ్వానం మేరకు హాజరైన వాసుపల్లి గణేష్ కుమార్ కి జీకే ఫౌండేషన్ , యూత్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ ఇక్కడి నీలమ్మ వేప చెట్టు దిగువ రోడ్డున ప్రతి ఏటా అంగరంగ వైభవంగా వినాయక ఉత్సవాలు జరుగుతాయి అన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని ప్రతిష్టించి ప్రతిరోజు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తిని పెంపొందించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. మండపాలంకరణతో పాటు ఇక్కడి వినాయకుడు రథంపై చూడచక్కని రూపంలో దర్శనం ఇస్తూ ఏర్పాటు చేయడం బాగుందన్నారు. కార్యక్రమంలో వైసిపి వార్డు నాయకులు, వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబి సందర్భంగా పట్టణంలో ముస్లిం సోదరుల ర్యాలీ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో సోమవారం జామియా మసీద్ ముస్లిం సోదరుల మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జామియా మసీద్ కమిటీ ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మళ్ల సురేంద్ర మాట్లాడుతూ సమాజాన్ని శాంతి వైపు నడిపించిన దివ్య చరితుడు మహమ్మద్ ప్రవక్త అని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జామియా మసీద్ ప్రెసిడెంట్ లాయర్ హుస్సేన్ మళ్ల సురేంద్ర ను దుస్సాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఖాజి రెహ్మాన్ షరీఫ్ ,షేక్ జిలాని, షేక్ ఉమర్, షేక్ నిజం, షేక్ రియాజ్, బడా బాబు, షేక్ ఖాదర్, రషీద్ భాయ్ జామియా మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక సాధారణ సంపాదన మరియు ప్రముఖ సంఘ కార్యకర్త, కంచర్ల. సుగుణ రాణి 80వ పుట్టినరోజు కార్యక్రమం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ సమాజ సేవకుడు మరియు సాధారణ దాత కంచర్ల సుగుణ రాణి 80వ జన్మదిన వేడుకలను శ్రీ స్వామి వివేకానంద అనాథ శరణాలయంలో కంచర్ల కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 500 మంది పేదలకు, (80) అంధులకు, వృద్ధులకు, సంస్థ వాలంటీర్లకు మహా అన్నదానం, 80 మంది పేదలకు నిత్యావసరాలైన బియ్యం, పప్పులు అందజేశారు. వివేకానంద ఇనిస్టిట్యూట్ వారు ట్యూషన్ విద్యార్థులకు గొడుగులు, పుస్తకాలు, బిస్కెట్లు, చాక్లెట్లు అందించారు. అనంతరం సుగుణ రాణి మామిడి మొక్కను నాటారు. ఈ సందర్భంగా కంచర్ల. రాంప్రసాద్ మాట్లాడుతూ అనాథ శరణాలయంలోని పెద్దల మధ్య మా అమ్మ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, వివేకానంద సంస్థానం అంటే మా కుటుంబ సభ్యులకు ఎంతో అభిమానం ఉందని, అందుకే సంస్థానంలోనే అన్ని కార్యక్రమాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల. అన్నపూర్ణమ్మ, సుజాత కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకే తొలి ప్రాధాన్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సి.ఎం చంద్రబాబు, డిప్యూటీ సి.ఎం పవన్, హెచ్ ఆర్ డి మంత్రిశాఖ నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన కృష్ణయ్య తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి రుజువు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత, ప్రజతకోసం, పార్టీకోసం కష్టపడిన ఎందరో ఆశావాహులు ఎదురుస్తున్న కీలకమైన నామినేటెడ్ పోస్టుల భర్తీకి తొలి అడుగు పడింది. అందులో భాగంగానే విశ్రాంతి ఐఏఎస్ అధికారి పి. కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) చైర్మన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఏపీపీసీబీ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ గా కృష్ణయ్య ఈరోజు బాధ్యతలు చేపట్టారు. అనంతరం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన కృష్ణయ్యను పార్టీ కార్యాలయ సిబ్బంది, నాయకులు ఘనంగా సత్కరించి అభినందించారు. తొలి నామినేటెడ్ పోస్టును దక్కించుకున్న కృష్ణయ్య కోసం కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, ప్రోగ్రాం కమిటీ ఇంఛార్జ్ నున్న రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ..తొలి నామినేటెడ్ పోస్టును బీసీలకు చంద్రబాబు కేటాయిండం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపీపీసీబీ చైర్మన్‌గా ఆయన రాష్ట్రానికి మరిన్ని విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఐఏఎస్ అధికారిగా కృష్ణయ్యకు ఉన్న అపారమైన అనుభవంతో ప్రభుత్వానికి, ప్రజలకు మరిన్న ఉన్నతమైన సేవలు అందించాలని కాంక్షించారు.

## ఆకట్టుకున్న సామవేదం షణ్ముఖ శర్మ ఆధ్యాత్మిక ప్రవచనాలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలలో భాగంగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న సమన్వయ సరస్వతి, వాగ్దేవి వరపుత్ర, ప్రవచనన విరంచి సద్గురు శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ శ్రీ పరమేశ్వరి వైభవం ప్రవచనాలు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. సరస్వతి కృప లేకపోతే బుద్ధహీనులు అయిపోతాడు ఋషులు తపస్సు చేయడం వల్ల తపోశక్తి లభిస్తుంది. దేవతలు రావడం వల్ల దైవశక్తి కలుగుతుంది రెండు శక్తులు కలిస్తే క్షేత్రం .వ్యాస మహర్షి సరస్వతి దేవి అనుగ్రహంతో వేదాంత గ్రంధాలు రక్షించగలిగారు ఆలయాలు ఉన్నా లేకపోయినా క్షేత్రంలో భగవంతుని శక్తి మాత్రం ఉంటుందన్నారు.

సనాతన ధర్మం వల్లే దైవ క్షేత్రాలు ఏర్పడ్డాయి.

ఆదిశంకరాచారి 126 సంవత్సరాలు జీవించి పిల్లలందరికీ భారతదేశం సనాతన ధర్మాలు తెలియపరచారు. వేదాలు, పురాణాలు గురించి పిల్లలకు తల్లిదండ్రులు తెలియజేయాలి అని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రతిష్ఠ శతజయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ గణపతికి వైభవంగా వీడ్కోలు





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తమ భక్తి ప్రపత్తుల్ని చాటుతూ ఈనెల ఏడో తేదీ నుంచి 16 వరకు గణపతి నవరాత్రుల్ని పురుషోత్తపురం దరినున్న కంఫర్ట్ హెూమ్స్ ప్రాంత వాసులు శ్రీ విజయ గణపతికి హెూమాలు, సహస్ర నామావళి అష్టోత్తరం, పూజలతో నిర్వహించి సోమవారం వైభవంగా వీడ్కోలు పలికారు. సాయంత్రం శోభాయాత్ర నిర్వహించిన అనంతరం ఏకదంతుని నిమజ్జనానికి తరలించారు. అర్చక స్వాములు చొప్పల్లి భాస్కరరావు శర్మ, ఉందుర్తి రామారావు శర్మ ప్రతినిత్యం గణనాధునికి పంచామృతాభిషేకాలు, షోడశోపచారాలు, విశేష పూజలతో భక్తి భావనలు వెదజల్లారు. ఉదయం నుంచి రాత్రి పర్యంతం నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో పరిసర గ్రామస్తులైన జీవి కాలనీ, శివశంకర కాలనీ, హెచ్ బి కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని బప్పా మోరియా సేవలో తరించారు.ప్రతి సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో బాల కళాకారులు అత్యుత్సాహంతో తమ గాత్ర, నృత్య కళా ప్రావీణ్యాన్ని ఆవిష్కరించిన తీరు అద్భుతం. ఇక చివరి రోజున నిర్వహించిన "లడ్డు" వేలం పాటలో కే రవీంద్ర, కుమారి దంపతులు సమర్పించిన లడ్డూను మొల్లేటి గణేశ్వరరావు, జయలక్ష్మి దంపతులు దక్కించుకుని స్వామి కృపకు పాత్రులు అయ్యారు.

ఈ ఏటి కార్యక్రమాలు నివాసితుల సమాదరణ మూలంగా విజయవంతం అయ్యాయని ఆలయ కమిటీ అధ్యక్షులు ఆర్ సింహాచలం మాస్టర్ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. కమిటీ ప్రతినిధులు కే రవీంద్ర, సుబ్బారావు, డి సునీత, ఎల్ ఉమాదేవి, ఏ సురేష్ తదితరులు, నివాసితుల సంక్షేమ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు జి సత్యనారాయణ, వి రామకృష్ణ, పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు వివి రమణమూర్తి, కేడి రెడ్డి, ఈసి మెంబర్స్ పర్యవేక్షణలో సాగిన ఈ కార్యక్రమానికి ఎం సత్య శ్రీనివాస్ కంపీరర్ గా వ్యవహరించి మంత్రముగ్ధుల్ని గావించారు.

## సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో సెప్టెంబర్ 18 న అంతర కళాశాలల కోడ్ కాన్ఫ్లక్స్ పోటీలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగ ఆధ్వర్యంలో "జాతీయ ప్రోగ్రామర్స్ డే " సందర్భంగా సెప్టెంబర్ 18 న అంతర కళాశాలల "కోడ్ కాన్ఫ్లక్స్ 2క24" పోటీలు నిర్వహిస్తున్నామని డా. సిస్టర్ షైజీ , ద్వితీయ భాష విభాగ అధ్యక్షులు పి.కె.జయలక్ష్మి,కంప్యూటర్ విభాగ అధ్యక్షులు కే.నాగ శిరీష తెలిపారు. కళాశాల విద్యార్థినులతోపాటు విశాఖపట్నంలోని అనేక డిగ్రీ కళాశాలల విద్యార్థినులు కూడా ఈ పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ లికోడ్ కాన్ఫ్లక్స్‌లి పోస్టర్ ని ఆవిష్కరించారు. కౌన్ బనేగా సైబర్ చాంప్, టెక్ ట్విస్ట్, వర్డ్ క్రాకిల్, టెక్నో మైండ్ ఛాలెంజ్, సింబాలిక్ స్మార్ట్‌లు మరియు ఇంపాక్ట్ కోడ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.విజేతలకు జ్ఞాపికలు ప్రమాణపత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.దీప్తి,ఎస్.మాధురి,జె.అనిత రాణి,కుంకుం ధారా తో పాటు కంప్యూటర్ సైన్స్ విద్యార్థినులు పాల్గొన్నారు. ఆసక్తి గలవారు సంప్రదించవలసిన నంబరు-కోఆర్డినేటర్- జి. దీప్తి 9949814213.

## మోటార్ వర్కర్స్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేసిన 2023 నూతన మోటార్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24,25 తేదీల్లో బెంగుళూరులో జరిగే ఆల్ ఇండియా మోటార్ వర్కర్స్ 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి మోటార్ కార్మికులకు పిలుపునిచ్చారు. మండలం లోని మూలపేట గ్రామం లో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా డీజిల్, పెట్రోల్ ధరలు ఒకే విధంగా అమలు చేయాలని జాతీయ రహదారుల పై పెట్టిన టోల్ గేట్లు ఫీజులను నియంత్రించాలని భారీగా పెంచిన ఇన్సూరెన్స్,రోడ్ టాక్స్,మోటార్ వాహన విడభాగాల ధరను నియంత్రించాలని ప్రమాదకరంగా ఉన్న రోడ్లు పక్కాగా వేసి వాహనదారులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అధికారం లో వస్తే వంద రోజులు డీజిల్, పెట్రోలు నిత్యావసర వస్తువులు ధరలు తగిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల మంది ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి 12 ఏళ్ళు దాటిన ఒక హామీ కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో సంఘంనాయకులు కృష్ణ, పల్ల నర్సింగరావు,సూరి అప్పారావు, సి.హెచ్ రాము, బి.సత్తిబాబు, సుబ్బు రాజు, అంజినెయ్యాలు పాల్గొన్నారు,

## మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పోతిన సన్యాసి రావు ఆశయ సాధన కు కృషి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కమ్యూనిస్టు పార్టీ నాయకులు , మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పో తిన సన్యాసి రావు ఆశయ సాధన కు సీపీఐ శ్రేణులంతా కృషి చేయాలని గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ పిలుపు నిచ్చారు . సోమ వారం పెద గంట్యాడ సిపిఐ కార్యాలయం లో స్వర్గీయ పో తిన సన్యాసి రావు 40 వ వర్ధంతి కార్యక్రమం జి. ఆనంద్ అధ్యక్షతన జరిగింది. తొలుత సన్యాసి రావు చిత్రపటానికి సిపిఐ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పో తిన సన్యాసి రావు శాసన సభ్యునిగా ఉక్కు నిర్వాసితులకు స్టీల్ ప్లాంట్ లో ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించడం లో ఎంతో కృషి చేశారని కొనియాడారు.ఈ ప్రాంతం లో కమ్యూనిస్టు పార్టీ బలోపేతం , ప్రజల సమస్యలపై పోరు సాగించారని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప ల్లెటీ పోలయ్య , జి. ఆనంద్ , కె. అచ్యుత రావు, ఏల్లెటి శ్రీనివాస్ ,కె. రాజ బాబు , కె. పోతన్న , పి. దుర్గా రావు, సోమేష్ ,శివ , ఈశ్వర్ రావు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి జరగాలి.. ప్రజలు సంతోషంగా ఉండాలి: హెూంమంత్రి అనిత



రాష్ట్రం అభివృద్ధి చెందాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని అరుణాచలేశ్వర్వుడ్ని కోరుకున్నట్టు రాష్ట్ర హెూం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అరుణాచలం పర్యటనలో భాగంగా కుటుంబసభ్యులతో కలిసి జ్యోతిర్లింగ స్వరూపుడైన ఆ మహాశివుడ్ని కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి అనిత దర్శించుకున్నారు. అంతకు ముందు గిరి ప్రదక్షిణ కూడా చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణ మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

## సింగర్ దుర్గా ప్రసాద్ పండా కు "జాతీయ నంది అవార్డు పురస్కారం"



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** గార మండలం జొన్నలపాడు గ్రామానికి చెందిన శ్రీకాకుళం జిల్లా వాసి దుర్గా ప్రసాద్ పండాకు కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ మరియు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ నంది పురస్కారాలు విజయవాడ బాలోత్సవ్ భవన్ లో తెలుగు వెలుగు సంస్థ వారు 40 మంది కాళాకారులకు నంది అవార్డు" ఇవ్వడం జరిగింది... అందులో భాగంగా సింగర్ దుర్గా ప్రసాద్ పండా కు సినీ,డివోషనల్, జానపద గాయకుడిగా గుర్తించి సంస్థ వారు" నంది అవార్డు" ఇచ్చారు. ఇందులో భాగంగా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,శ్రీనివాస్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి లారస్ ల్యాబ్స్ కోటి రూపాయలు విరాళం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** వరద సహాయక చర్యలకు మద్దతుగా ముఖ్యమంత్రి సహాయనిధికి పరవాడ ఫార్మసిటీ లారస్ ల్యాబ్స్ ఒక కోటి రూపాయల గణనీయమైన విరాళాన్ని అందించింది. సీఈఓ డాక్టర్ సత్యనారాయణ చావా తన సతీమణి నాగ రాణి చావా, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు చావాతో కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్వయంగా విరాళం చెక్కును అందించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో. లారస్ ల్యాబ్స్ మరియు ఇతరులు చూపిన దాతృత్వం మరియు నిబద్ధతకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు, ఈ నిధి వరదల వల్ల నష్టపోయిన వారి కోసం కొనసాగుతున్న సహాయక చర్యలకు గొప్పగా సహాయపడుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## జనసేన కార్యాలయంలో భారీ అంబలం పూజ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో మహా గణపతి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా కూటమి నాయకులు( స్వామీలు ) వినాయకుని భారీ అంబలం పూజ అత్యంత ఘనంగా జరిగింది. అనంతరం కార్యాలయంలో నైవేద్యలతో స్వామివారికి నివేదన , స్వామివారికి ప్రత్యేక హరతులు కూడా కన్నుల పండుగగా నిర్వహించారు. అంబలం పూజలో వినాయకుని స్తుతిస్తూ భక్తి రసమైన గీతాలను స్వాములు ఆలపించారు. ఈ అంబలం పూజ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ పరిరక్షణే మా విధానం, మా నినాదం



సింహాచలం, (విశాఖ సమాచారమ్): విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా చూడడమే టిడిపి విధానమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వాజ్ పాయ్ ప్రధానిగా ఉన్నప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదన ఆగినా, ప్రైవేటీకరణ జరగబోదని స్టీల్ మంత్రి కుమారస్వామి విశాఖలో ప్రకటించినా అది టిడిపి వల్లే సాధ్యపడిందనేది తెలుసుకోవాలని హితవు పలికారు. సోమవారం సింహాచలం పవిత్రోత్సవాల్లో పాల్గొన్న ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ఒక పరిశ్రమ కాదని, తెలుగు ప్రజల ఆత్మ గౌరవం, గుండె చప్పుడని పేర్కొన్నారు.

స్టీల్ ప్లాంట్ కోసం ఎమ్మెల్యేగా తాను చేసిన రాజీనామాపై 3 సంవత్సరాల పాటు తాత్సారం చేసి ఎటూ తేల్చకుండా ఎమ్మెల్సీ ఎన్నికల సమయానికి ఆమోదించి వైసీపీ రాజకీయం చేసిందని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఓటుకు ఉండే ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని రాజీనామా విషయమై కోర్టుకు వెళ్లానే తప్ప, కేవలం రెండు నెలల గడువున్న పదవి కోసం కాదని తెలుసుకోవాలన్నారు. టిడిపి పోటీ పెట్టకపోవడం వల్ల ఎమ్మెల్సీగా గెలిచిన నాయకుడు, మంత్రిగా ఉంటూ రాష్ట్రంలో అత్యధిక ఓట్ల తేడాతో ఓడిపోయిన కోడికి గుడ్డుకు తేడా తెలీని మరో వైసీపీ నాయకుడు ఈ అంశంపై చవకబారు విమర్శలు మానుకోవాలని సూచించారు. వైసీపీ దిగజారుడు రాజకీయాలు మానుకోకపోతే ఇప్పుడు వచ్చిన 11 స్థానాల్లో ఒకట్లు పోయి వచ్చే ఎన్నికల్లో గుండు సున్నా మాత్రమే మిగులుతుందని హెచ్చరించారు.

# లక్ష్మీ గణపతి ఆలయంలో గురుస్వాములకు సత్కారం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక పట్టణం రింగ్ రోడ్డు, ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో వినాయక నవరాత్రులు ముగింపు సందర్భంగా లక్ష్మీ గణపతి ఆలయం లో వినాయక చవితి నుండి నేటి వరకు నవరాత్రులుఎంతో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమలు నిర్వహించినందుకు మల్ల సురేంద్ర,మళ్ళ సూరిబాబు గురుస్వాములును వినాయక మాలదరణ భక్తులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో చోడవరం స్వయంభు దేవాలయం తర్వాత, అంతటి గుర్తింపు తెచ్చుకున్న దేవాలయం అనకాపల్లి ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో వున్న లక్ష్మీ గణపతి దేవాలయం అని, ఇటువంటి చోట 120 మంది మాలలు ధరించి తెల్లవారక ముందే రోజు భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించుకోవడం మంచి శుభ పరిణామం మని, ప్రతి ఒక్కరికి ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నాలు తొలగిపోయి అందరూ ఆరోగ్యంగా, ఆర్థికంగా, బాగుండాలని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, మాలదారులు యల్లపు నూకరాజు, మల్ల గోపి, పొలిమేర ఆనంద్, పోలవరపు త్రినాథ్, పిడి ప్రసాద్, యల్లపు చంద్రమోహన్, దాడి బుజ్జి, కాంద్రేగుల బుజ్జి, మల్ల సంతోష్, సూరిశెట్టి బాల,కర్రీ రుద్రి నాయుడు, కాంద్రేగుల జోగేంద్ర, అధిక స్థాయిలో వినాయక భక్తులు పాల్గొన్నారు.

# పోర్ట్ జిజె హాస్పిటల్‌ను ప్రైవేటు వారికివ్వరాదు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ ను సాలిగ్రాంపురంలో 1984వ సంవత్సరంలో 150 పడకల సామర్థ్యంతో నిర్మించారు. ప్రస్తుతం 80 పడకలతో సమర్థవంతంగా పోర్టు & డాక్ అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు, రిటైర్ అయిన కార్మికులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, పూల్ కళాశీలకు, సిహెచ్ఎల్ క్యాజువల్ కార్మికులకు మరియు సిఐఎస్ఎఫ్ ఉద్యోగులు వారి వారి కుటుంబ సభ్యులకు దశాబ్దాల తరబడి 35వేల కుటుంబాలకు సేవలందిస్తున్నది. అటువంటి మన పోర్టు హాస్పిటల్ ను పిపిపి పద్ధతిలో "మల్టీ డిసిప్లెనరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్" గా 300 పడకలతో ప్రైవేటు వారికి ఇచ్చేయాలనే నిర్ణయం దుర్మార్గం. ఈ నిర్ణయాన్ని సిఐటియు నిర్ద్వందంగా వ్యతిరేకిస్తున్నది. ఇదే గనుక అమలయితే పోర్టు , డాక్ కార్మికుల, ఉద్యోగుల కుటుంబాలు(సుమారు 35 వేల మంది) ఆరోగ్య భద్రతను ప్రైవేటు వారి చేతుల్లో పెట్టడమే అవుతుంది. ప్రైవేటు యాజమాన్యం దయాదాక్షిన్యాలపై ఆధార పడాల్సి వస్తుంది. పోర్టుల్లో పిపిపి/బిఓటి విధానాలు విఫలమయ్యాయి అని గతంలో స్వయంగా 'కాగ్' (కంప్ట్రోలర్ , ఆడిటర్ జనరల్) మొట్టికాయలు వేసిన సంగతి విదితమే. విశాఖ పోర్టులో ఇప్పటికే పోర్టుకు గుండెకాయ లాంటి ఓ హెచ్ పి(ఓర్ హాండ్లింగ్ ప్లాంట్)ను, కంటైనర్ టెర్మినల్ ను అలాగే వివిధ విభాగాలు మరియు 8 బెర్తులు ప్రైవేటు వారి చేతుల్లోకి పోయాయి. ఇంకా నేషనల్ అస్సెట్స్ మోనోటైజేషన్ పైప్ లైన్ పథకం కింద మరో 5 బెర్తులు పిపిపి పద్ధతిలో కారుచౌకగా ప్రయివేటు పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు నిర్ణయించింది కేంద్ర బిజెపి ప్రభుత్వం. పై అనుభవాల దృష్ట్యా ఒకసారి ప్రైవేటు వాడి చేతుల్లోకి వెళితే తిరిగి పోర్టు చేతుల్లోకి వచ్చే అవకాశం లేదు. ఇప్పుడు హాస్పిటల్ కూడా ప్రైవేటుపరమయితే అదే పరిస్థితి. అప్పుడు వైద్యం వేలాదిమంది పోర్టు , డాక్, పెన్షనర్ల, పూల్ మరియు కాజువల్ కుటుంబాలకు దూరమవుతుంది. మొదట్లో బ్రహ్మాండంగా ఉంటుందని భ్రమ పెడతారు. అనంతరం ఇది ఒప్పందంలో లేదు, అది ఒప్పందంలో లేదు, ధరల పెరిగాయి, ఇది వర్తించదు అది వర్తించదు, మీరు డబ్బులు చెల్లిస్తే గాని కుదరదని కరాఖండిగా చెబుతారు. మనపై అదనంగా మోయలేని భారం పడుతుంది. కరోనా మహమ్మారి కాలంలో ప్రయివేట్ ఆసుపత్రులు ఎంతలా దిగజారి ప్రజలను దోచుకున్నాయో మన కళ్ళ ముందు ఇంకా మెదలాడుతూనే ఉంది. ఇదే జరిగితే భవిష్యత్తులో మనం వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడుతుంది.

90 ఏళ్ల విశాఖ పోర్టు చరిత్రలో ప్రత్యక్షంగా లేక పరోక్షంగా రాత్రనకా, పగలనకా చెమటోడ్చి పోర్టును ఈ ఉన్నత స్థితికి, అంతర్జాతీయ స్థాయికి తీసుకువచ్చిన ఉద్యోగ, కార్మిక, రిటైర్ అయిన కార్మికుల కుటుంబాలకు వైద్య ఖర్చులు తగ్గించాలన్న నెపంతో ప్రైవేట్ వారికి కట్టబెడతామన్న దుర్మార్గపు ఆలోచన విరమించుకోవాలి. ఉద్యోగులు మరియు కార్మికులు పొందే వైద్యాన్ని లాభనష్టాలు బేరీజు వేయడం దుర్మార్గం. 'మెరుగైన వైద్యం అందించడం యాజమాన్యం బాధ్యత-పొందడం ఉద్యోగ, కార్మికుల హక్కు'. పోర్టుల హాస్పిటల్స్ విషయమై ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు అన్ని ఫెడరేషన్ల అభిప్రాయాలు తీసుకునే ముందుకు వెళ్తామని గతంలో హామీ ఇచ్చిన ఐపీఎ మాట తప్పింది. పోర్టులోనున్న కార్మిక సంఘాలన్నీ ఏకపక్షంగా పోర్టు హాస్పటల్ ను ప్రైవేటీకరించొద్దని స్పష్టంగా చెప్పాయి . ఏపీ హైకోర్టు కూడా హాస్పిటల్ విషయమై కార్మిక సంఘాల అభిప్రాయాలను తీసుకోవాలని చెప్పింది. కార్మికులు, కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా గోల్డెన్ జూబ్లీ హాస్పటల్ ప్రైవేటుకు ఇవ్వడానికి యాజమాన్యం మరియు ప్రభుత్వం ముందుకెళ్లడం చూస్తే ఎంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తోంది.

అందువలన, ఉద్యోగ, కార్మిక, రిటైర్ అయిన కార్మికుల కుటుంబాలకు పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ ను నష్టదాయకమైన పిపిపి పద్ధతిలో ప్రైవేటు వారికివ్వరాదని, దానికి బదులుగా నిరంతరం లాభాలతో నడుస్తున్న విశాఖ పోర్టు సొంత నిధులతోనే పోర్టు ఆసుపత్రిని అత్యంత మల్టీ-సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, స్పెషలిస్ట్ డాక్టర్లను, ల్యాబ్ లను, స్పెషలైజ్డ్ స్టాఫ్ ను, నాణ్యమైన మందులను పోర్టు సొంత నిధులతోనే అభివృద్ధి చేసే చర్యలను చేపట్టాలని సిఐటియు కోరుతోంది. ఈ విషయమై పోర్టు యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వం పోర్టు %+జీ% ఆసుపత్రిని పి పి పి ఇవ్వాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

విశాఖ పోర్టు ఆసుపత్రిని పిపిపి కి ఇవ్వాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, పోర్టు సొంత నిధులతోనే "మల్టీ సూపర్ స్పెషాలిటీ" ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కోరుతూ వేలాది సంతకాలు సేకరణ ఈరోజు నుంచి చేసి విశాఖపట్నం పోర్టు చైర్పర్సన్ గారికి, అలాగే ట్రాన్స్పోర్టు సెక్రటరీ, న్యూ ఢిల్లీ గారికి అందజేస్తారు. సెప్టెంబర్ 19 నిరసన బ్యాడ్జీలతో నిరసన, పోర్టు వద్ద సెప్టెంబర్ 24న ఒక రోజు ధర్నా చేద్దాం. అనంతరం పోర్ట్ హాస్పటల్ వద్ద వేలాది మందితో అక్టోబర్ 1నుంచి నిరవధిక దీక్షలు చేద్దాం, సాధించుకుందాం. ఈ వివిధ రకాల ఆందోళనా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పోర్ట్ అండ్ డాక్ ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు, క్యాజువల్ వర్కర్లు, పూల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు కోరుతున్నది.

ఈరోజు ప్రెస్మీట్లో యునైటెడ్ పోర్ట్ ,డాక్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి రామలింగేశ్వర రావు,వి డి ఎల్ బి , డాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జక్కన్న సత్యనారాయణ బి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కారించాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో 8 ప్రభుత్వ వైద్య విభాగంలో పనిచేస్తున్న మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని సోమవారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లాప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ ఆధ్వర్యంలో అనకాపల్లి ఎంపీ సీ ఎం రమేష్ కు వినతిపత్రంసమర్పించారు ఈసందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ కార్మికులు గుత్తేదారులు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదన్నారు. వేతనాలు ఎప్పుడు ఇస్తారని అడిగితే... బిల్లులు రాలేదని, అందుకే ఇవ్వలేదని సాకులు చెబుతున్నారని పేర్కొన్నారు. దుర్భర పరిస్థితుల్లో వైద్య విభాగ ఒప్పంద కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణం ప్రభుత్వం స్పందించి ఒప్పంద కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేయాలని, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్లో కలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, యూనిఫామ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే ఈ నెల 30నుండి సమ్మె వెళ్ళితునట్లు తెలిపారు కార్యక్రమం లో కిరణ్, సుధీర్, వడ్డాది ఈశ్వరరావు, వినోద్ కుమార్,విజయ్,వర లక్ష్మి, పాల్గొన్నారు.

# రీ-ఇన్వెస్ట్ సదస్సు.. బాబుకు మోదీ ప్రత్యేక పలకరింపు



రానున్న వెయ్యి సంవత్సరాలకు సిద్ధమవుతూ సుసిర్థ ఇంధన మార్గాన్ని భారత్ నిర్మిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భవిష్యత్తును పదిలపరిచేందుకు సౌర, పవన, అణు, జలవిద్యుత్‌పై భారత్ దృష్టి సారించిందని తెలిపారు. గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో జరుగుతున్న నాలుగవ అంతర్జాతీయ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ - రీ-ఇన్వెస్ట్ సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించారు. భారత్‌లో చమురు, గ్యాస్ నిల్వలు లేవని విషయాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఉన్నత శిఖరాలకు చేరడమే కాదు ఆ ఉన్నత శిఖరాలపై కొనసాగటం భారత లక్ష్యమని ప్రధాని మోదీ అన్నారు. మూడు రోజుల ఈ సదస్సులో ఏపీ, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ప్రభుత్వ, పరిశ్రమ, ఆర్థిక రంగాలకు సంబంధించిన దాదాపు పదివేల మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను ప్రధాని పరిశీలించారు. VR సెట్ ధరించారు.

తనపై ఎటువంటి ఒత్తిడి పనిచేయదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అదే సమయంలో భవిష్యత్ తరాలకు మేలు చేయాలని ఒత్తిడి తనపై ఉందని అన్నారు. అవసరాలకు సరిపడా వనరులు మన దగ్గరున్నాయి కాని మన అత్యాశలకు అవి సరిపోవని తెలిపారు. నెట్ జీరో అన్నది ఫ్యాన్సీ పదం కాదని, అది భారత్ అవసరమూ, నిబద్ధత అని మోదీ అన్నారు.

రీ-ఇన్వెస్ట్ సదస్సులో ప్రసంగించిన తర్వాత ప్రధాని మోదీ నేరుగా ఏపీ సీఎం చంద్రబాబును కలిశారు. వేదికపై ఆయనతో కరచాలనం చేసి ఏదో విషయాన్ని ఆయనకు వివరించారు. మైక్ శబ్దం ఎక్కువ ఉండటంతో దగ్గరకు వచ్చిన మరీ ఆయనతో ఏదో చెప్పారు. దాదాపు 15 సెకన్ల పాటు చంద్రబాబుకు మోదీ షేక్ హ్యాండ్ ఇస్తూనే ఉన్నారు.

నాన్ రెన్యువబుల్ ఎనర్జీ విషయంలో తాము భారీ స్థాయిలో వెళ్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. గాంధీనగర్ రీ-ఇన్వెస్ట్ సదస్సులో ఆయన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. నాన్ రెన్యువబుల్ ఎనర్జీ విషయంలో కేంద్ర ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా వ్యవహరిస్తోందని అన్నారు.

# మన్యం ధీరుడు చిత్రం విజయవంతం కావాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈనెల 20వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న 'మన్యం ధీరుడు' చిత్రం విజయవంతం కావాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. అల్లూరి సీతారామరాజు జీవిత కథతో ఆర.వి.వి.సత్యనారాయణ తెరకెక్కించిన మన్యం ధీరుడు చిత్రం విడుదల నేపథ్యంలో నగరంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ముఖ్యంగా పిల్లలు, యువత ఈ చిత్రాన్ని చూడాలని పిలుపునిచ్చారు. ఈ రోజుల్లో సినిమా తీయాలంటే ఒక సాహసమని.. అటువంటిది ఆర్ వి వి సత్యనారాయణ హీరోగా, దర్శకుడుగా, గాయకుడిగా ఈ చిత్రంలో విభిన్న పాత్రలు పోషించారన్నారు. ఆయన ఆహార్యం కూడా అల్లూరి సీతారామరాజు పాత్రకు సరిగ్గా సరిపోయిందన్నారు. మన్యం ధీరుడు ట్రైలర్ అద్భుతంగా ఉందని.. సినిమా కూడా అద్భుత విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ కు అభినందనలు తెలియజేశారు.

**స్ఫూర్తి ప్రదాత అల్లూరి సీతారామరాజు**

అల్లూరి సీతారామరాజు యువతరానికి స్ఫూర్తి ప్రదాత అని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాడిన స్వతంత్ర సమర యోధుడుగా చాలామందికి తెలుసు అన్నారు. కానీ అల్లూరి మంచి వైద్యుడు అని, ఉపాధ్యాయుడు అని రామ్ వెల్లడించారు. ఈ అన్ని విషయాలు కూడా 'మన్యం ధీరుడు ' చిత్రంలో ఆర్‌వివి సత్యనారాయణ చూపించారన్నారు. గతంలో సూపర్ స్టార్ కృష్ణ నటించిన అల్లూరి సీతారామరాజు చిత్రం లాగే మన్యం ధీరుడు కూడా సూపర్ హిట్ అవుతుందని ఆకాంక్షించారు. చిత్ర దర్శకుడు, హీరో ఆర్ వి వి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని.. స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో, అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో మన్యం వీరుడు చిత్రం తీశామన్నారు.

రంగశాయి నాటక గ్రంధాలయం బాదం గీర్ సాయి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పాత్ర మీకు బాగుంటుందని చెప్పి ఇచ్చిన ఏక పాత్రాభినయంలో మెప్పించిన ఆర్ వివి సత్యనారాయణ సినిమా తీయడం అభినందనీయం అన్నారు. అందరూ సినిమా చూసి ఆదరించి సినిమా ప్రయత్నానికి ప్రోత్సాహం ఇద్దాం అని పిలుపునిచ్చారు.

కాంద్రేగుల ఆదినారాయణ డిస్ట్రిబ్యూటర్ గా ఈ సినిమాని 50 ప్రదర్శనలు జరిగేలా విజయం ఇవ్వాలన్నారు.

డిస్ట్రిబ్యూటర్ కాంద్రేగుల ఆదినారాయణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా తీయడం కష్టం అన్నారు. ఈ తరానికి అల్లూరి కథను అద్భుతంగా తీసి ఆర్ వి వి అందించారన్నారు. ఈ చిన్న సినిమాను అదరించి అందరూ విజయవంతం చేయాలన్నారు.

బిల్డర్ సునీల్ మాట్లాడుతూ ఆర్ వి వి తీసిన ఈ సినిమా వ్యాపారంగా కాకుండా అల్లూరి కథతో ప్రజా చైతన్యం తెచ్చేలా ఉందని అన్నారు. అల్లూరి కథతో పాటు స్ఫూర్తి దాయక అంశాలు సినిమాలో చాలా ఉన్నాయన్నారు. గిన్నిస్ బుక్ రికార్డు హెూల్డర్ కోరుకొండ రంగారావు వ్యాఖ్యాతగా వ్యవహరించిన సమావేశంలో మీడియాకు కూడా ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లుగా నిర్మాత, అల్లూరి సీతారామరాజు పాత్రధారి, గాయకుడు, స్టంట్స్, ఆహార్య రూపకల్పన, లోకేషన్స్, దృష్యీకరణ లోనూ ముఖ్య భూమిక వహించిన ఆర్ వి వి సత్యనారాయణ ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో తెలుగు శక్తి యువత అభివృద్ధి సలహాదారు వి.వంశీ బాబు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258,
Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.